
## తిప్పర్తిలో జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమం:
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

8లో...





# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 03, నవంబర్ 2025 16 పేజీలు


# గోనే సంచుల గోల్‌మాల్

## ప్రజాధనానికి భారీగా గండి

2లో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సివిల్ సప్లై శాఖలో మరో పెద్ద గోల్‌మాల్ బయటపడబోతోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. గోనే సంచుల కొనుగోలు వ్యవహారంలో ఏళ్లుగా గుట్టుగా సాగిన అక్రమాలు, అధికార,ఔట్సోర్సింగ్ సిబ్బంది కుమ్మక్కు, బిల్లుల వసూలులో అవకతవకలు లాంటి అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.

- మిల్లర్ల బకాయిల పేరుతో దాటవేస్తున్న సివిల్ సప్లై సంస్థ
- గుట్టు విప్పితే కోట్లల్లో బయటపడనున్న అక్రమాలు
- చోద్యం చూస్తున్న రాష్ట్ర సివిల్ సప్లై శాఖ
- ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే కీలక విభాగం
- అందిన కాడికి నిలువు దోపిడి
- ఏడేళ్లుగా తేల్చని లెక్కలు
- దృష్టిసారించని విజిలెన్స్ శాఖ



# మృత్యువులోనూ వీడని ఏడడుగుల బంధం..

## వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- థార్ వాహనం రూపంలో వచ్చిన మృత్యువు..
- థార్ వాహనం ఢీకొని దంపతుల దుర్మరణం
- థార్ వాహనం చెరువు కాలువలో పడితే మరణాల సంఖ్య పెరిగేది

3లో...

బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:



9లో...

# కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త






# స్వచ్ఛతకు ప్రత్యేక కార్యాచరణ

- పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- అందరి భాగస్వామ్యంతో అమలు
- కొనసాగుతున్న పనులు
- పాఠశాలలకు కలగనున్న మహర్దశ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2లో..






# గోనే సంచుల కొను గోలు మాల్

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సివిల్ సప్లై శాఖలో మరో పెద్ద గోల్‌మాల్ బయటపడబోతోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. గోనే సంచుల కొనుగోలు వ్యవహారంలో ఏళ్లుగా గుట్టుగా సాగిన అక్రమాలు, అధికార,ఔట్సోర్సింగ్ సిబ్బంది కుమ్మక్కు, బిల్లుల వసూలులో అవకతవకలు లాంటి అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏడేళ్లుగా లెక్కలు తేలకపోవడం వెనుక ఉన్న అనేక మలుపులు ఇప్పుడు బయటపడే దశలో ఉన్నాయని తెలిసింది.

**గోనే సంచుల పేరుతో కోట్ల రూపాయల 'సంచి లెక్కలు'...**

ప్రతి రబీ, యాసంగి సీజన్‌కి ధాన్యం కొనుగోళ్లలో భాగంగా లక్షల సంఖ్యలో గోనే సంచులు కొనుగోలు చేస్తారు. వీటి కొరకు రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కాంట్రాక్టర్ల ద్వారా బిల్లులు చెల్లిస్తుంది. కానీ గత ఏడు సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ లెక్కలు సక్రమంగా తేలలేదు. కొనుగోలు చేసిన సంచుల సంఖ్య, గిడ్డంగుల్లో ఉన్న నిల్వల సంఖ్య, వినియోగం మధ్య విపరీత వ్యత్యాసం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే కీలక విభాగం..సప్లై శాఖలో గిడ్డంగులు, రవాణా, గోనె సంచుల కొనుగోలు, నిల్వ నిర్వహణ వంటి కీలక విభాగాలు ఎక్కువగా ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే నడుస్తున్నాయి. వీరిలో కొందరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బోగస్ బిల్లులు సృష్టించి, మిల్లర్ల బకాయిల పేరిట నిధులు దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్ల ముగిసిన తర్వాత రీ కన్సిలేషన్ చేసే ప్రక్రియలో సివిల్ సప్లై శాఖలో ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేసే సిబ్బంది అక్రమాలకు ఆజ్యం పోస్తున్నట్లు ఆ శాఖ అధికారుల దృష్టికి వెళ్లిన బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన స్థానిక ఉన్నత అధికారులు సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా వెనకేసుకొరావడం పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి. రీ కన్సిలేషన్ పేరిట కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాల్సిన అధికారులు సైతం అటువైపు పెద్దగా చూస్తే సాధించకపోవడంతో సివిల్ సప్లై శాఖ సంస్థలు ఔట్సోర్సింగ్ సిబ్బంది పనితీరు రోజురోజుకు దారి తప్పుతుంది తప్ప కళ్లెం వేయలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది .

**విజిలెన్స్ శాఖకు 'కనిపించని' దృష్టి..**

మూడేళ్ల క్రితమే ఈ వ్యవహారంపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదులు అందినప్పటికీ, ఇప్పటికీ దర్యాప్తు ప్రారంభం కాలేదు. అంతర్గత విచారణ ప్రారంభించినట్లు చెప్పినా, ఫైళ్ళు కదల్లేదు. లెక్కల తేడాలను సరిచేసే బదులు 'నిశ్శబ్దం' పాటించడమే అధికారుల ధోరణిగా మారింది.ప్రజాధనానికి గండి..గోనే సంచుల కొనుగోలు, రవాణా, నిల్వ ఖర్చుల కింద సంవత్సరానికి కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. వీటిలో కనీసం 20–25 శాతం వరకు నిధులు బోగస్ బిల్లుల రూపంలో మాయమవుతున్నాయని ఆర్థిక విభాగం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ లెక్కలు తేలితే కోట్ల రూపాయల అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**మిల్లర్ల బకాయిల పేరిట దాటవేత..**

మిల్లర్లకు బకాయిల పేరుతో సివిల్ సప్లై కార్పొరేషన్ అనేక చెల్లింపులు చేస్తోంది. కానీ పరిశీలన చేస్తే వాటిలో గోనే సంచుల సరఫరా పేరుతో బోగస్ బిల్లులు కలిపినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.రాష్ట్ర విజిలెన్స్ శాఖకూడా ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక తయారు చేస్తున్నట్లు సమాచారం.ప్రజాధనం దోచుకున్న వారిని రక్షి                ంచే ధోరణి కొనసాగితే,రాష్ట్ర సివిల్ సప్లై శాఖపై ప్రజాభారం మరింత పెరగడం ఖాయం అన్నట్లు తెస్తుంది.

**కొన్నేండ్లుగా సాగుతున్న గోల్ మాల్...**

కొన్నేండ్లుగా గన్నీ బస్తాల గోల్మాల్ జరుగుతున్నట్టు తెలిసింది.50 సంచుల కట్టలు కట్టి ఇవ్వాల్సిన ఎంఎల్ఎస్ పాయింట్అధికారులు, వారి ఇష్టారీతిగా గన్నీ బస్తాలను సరఫరాచేస్తుండటంతో అక్రమాలు చోటుచేసుకుంటున్నట్టు సమాచారం. కాగా,పౌరసరఫరాల శాఖ ఒక్కో కొత్త గన్నీ బస్తాను రూ.75.92చొప్పున ధరకు కొనుగోలు చేసింది. పాత బస్తాను రూ.28.30 పైసలకుకొనుగోలు చేసింది. ఇంత పెద్ద మొత్తంలో మాయమైన గన్నీబస్తాలు కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వద్ద ఉన్నాయా? లేఎంఎల్ఎస్ పాయింట్ అధికారులు ఎవరికైనా విక్రయించారా?అనే విషయాలపై అధికారులు విచారించాల్సి ఉన్నది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017 18 ఖరీఫ్ సీజన్ నుంచి 2024 25 రబీ సీజన్ వరకు 36 లక్షల 22వేల927 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇందుకుగాను 10 కోట్ల 52 లక్షల 13వేల325 బస్తాలను వినియోగించినట్లు సివిల్ సప్లై శాఖ సంస్థ పేర్కొంటున్నది. ఇందులో 4 కోట్ల 49లక్షల56వేల895 కొత్తవి ,6 కోట్ల 2లక్షల56వేల430 పాతవి గన్నీబస్తాలను ఉపయోగించినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే ఇప్పటివరకు ఉపయోగించిన బస్తాల్లో ఎన్ని బస్తాలు సీఎంఆర్ ప్రభుత్వానికి చేరిందో, మిగిలిన బస్తాలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు ఎన్ని చేరినాయో, మిల్లర్ల వద్ద నుంచిఎన్ని బస్తాలు తిరిగి సివిల్ సప్లై సంస్థకు చేరాల్సి ఉందో స్పష్టతనివ్వడానికి సివిల్ సప్లై సంస్థ గోప్యత ప్రదర్శిస్తుండడంతో అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వాస్తవంగా ప్రతి సీజన్ ధాన్యం కొనుగోలు ముగియగానే రీ కన్సిలేషన్ చేసే విభాగం కొనుగోలు కేంద్రంలోకి ఇచ్చిన బస్తాలు తిరిగి రాకపోతే కొత్త బస్తాలకు 75.92 పైసలు పాత బస్తాలకు 25.88 పైసల చొప్పున సివిల్ సప్లై సంస్థ 2021 22 ఖరీఫ్ సీజన్ లో 37 లక్షల 77 వేల 163 రూపాయలను రికవరీ చేసింది. అదే 2022 23 ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన బస్తాల్లో దాన్యంతూకం వేసిన బస్తాలు పోను మిగిలిన బస్తాలను రికవరీ కింద కొత్త బస్తాలకు రూ.75.92 పైసలు చొప్పున ,పాత బస్తాలకు రూ.25.85 పైసలు చొప్పున 80 లక్షల 10వేల 630 రూపాయలను సివిల్ సప్లై సంస్థ రికవరీ చేసింది. ఇదిలా ఉంటే మిల్లులకు ఎన్ని బస్తాలు కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎగుమతి చేశారో, చేస్తే వాటి నుంచి ఎన్ని బస్తాలను సిఎంఆర్ రూపకంగా ప్రభుత్వానికి ఎగుమతి చేశారో, మిగిలిన బస్తాల్లో ఎన్ని బస్తాలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు ఇచ్చారో, మిగిలిన బస్తాలు మిల్లర్ల వద్ద ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో ఆరా తీయకుండా గత ఏడు సంవత్సరాలుగా సివిల్ సప్లై సంస్థ మీనా మేషాలు లెక్కిస్తుండడంతో అనేక అనుమానాలు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కాగా కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు ఏ సీజన్ కు,ఆ సీజన్ మేరకు ఇచ్చిన ధాన్యానికి సీఎంఆర్ రూపకంగా బియ్యం ఇవ్వడంతో పాటు గన్ని బస్తాల లెక్కల నివేదికలను సివిల్ సప్లై సంస్థకు అప్పగించినా, కొంతమంది మిల్లర్లు రీ కన్సిలేషన్ చేయించుకోవడంలేదని నిజాయితీగా సీఎంఆర్ ఇచ్చిన మిల్లులకు మిల్లింగ్ చార్జీలు ఇవ్వకుండా తిరిగి సదరు మిల్లుల పైనే విజిలెన్స్ దాడులు చేసేలా సివిల్ సప్లై శాఖ అధికారులు లోపాయకారిగా ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణ లేకపోలేదు.

**డిఫాల్ట్ మిల్లర్ల భుజాలపై తుపాకులు పెట్టి నిజాయితీ మిల్లర్ల ను కాల్చడమా...**

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు దించుకున్న ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ రూపకంగా బియ్యాన్ని ఎగుమతి చేసిన మిల్లర్లపైనే డిఫాల్ట్ మిల్లర్ల యజమానుల భుజాలపై తుపాకులు పెట్టి కాల్చే వాతావరణ ధోరణిలో అధికార యంత్రాంగం పనితీరు కనిపిస్తుందేతప్ప కోట్ల కొద్ది రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని మింగిన మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష           ్య ధోరణి అవలంబిస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 2022 23 రబి సీజన్ సంబంధించిన రూ. సుమారు గా 853 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని తిరిగి రాబట్ట లేక పోయారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత ఏడు సంవత్సరాలకు సంబంధించిన గన్ని బస్తాల వ్యవహారంపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ శాఖ దృష్టి సారించి కూపి లాగితే కోట్ల కొద్ది రూపాయల ప్రజాధన దుర్వినియోగం సంఘటన వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఈ యాదాద్రి భువనగిరి, సూర్యాపేట ,నల్గొండ జిల్లాలో సైతం నెలకొన్నట్లు తెలుస్తుంది.

# స్వచ్ఛతకు ప్రత్యేక కార్యాచరణ

## పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## కొనసాగుతున్న పనులు

## అందరి భాగస్వామ్యంతో అమలు

## పాఠశాలలకు కలగనున్న మహర్దశ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష           ్యంగా ప్రభుత్వము ఈ విద్యా సంవత్సరం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలను అమలు చేస్తూ ముందుకెళ్తుంది. వివిధ పథకాల కింద నిధులను విడుదల చేస్తూ పాఠశాలల అభివృద్ధికి బాటలు వేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసే నిధులతోపాటు పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు కూడా నిధులు విడుదల కావడంతో అభివృద్ధి పథంలో పాఠశాలలు నడుస్తున్నాయి. విద్యార్థుల సంఖ్య కూడా ఈ విద్యా సంవత్సరం పెరిగింది. సౌకర్యాల కల్పనతో పాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడము సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడం పాఠశాలల బలోపేతానికి దోహదపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా సురక్షి           త ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష           ్యంగా 5 అంశాలతో కూడిన 5.0 ప్రత్యేక కార్యాచరణ అమలుకు రాష్ట్ర విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అక్టోబర్ 31న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 5.0 కార్యాచరణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆదర్శ కమిటీ సభ్యులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమం అమలులో భాగస్వామ్యం అవుతున్నారు. వారం రోజులపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. గత మూడు రోజులుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5.0 కార్యాచరణ కొనసాగుతుంది. సూర్యాపేట జిల్లాలో 872 పాఠశాలలు, నల్లగొండ జిల్లాలో 1207 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 659 పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. పాత భవనాలను గుర్తించాలి. ప్రమాదకర నిర్మాణాలను మండల స్థాయి అధికారులు పరిశీలించి గుర్తించి కూల్చివేసేందుకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉంటే డీఈఓ లకు నివేదించాలి. పాఠశాలల్లో ప్రహరీ గోడలు, ప్రధాన గేట్లు తదితర సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా పరిశీలించాలి. పాఠశాలల్లో పాత ఫర్నిచర్ ఉంటే పాడైన వస్తువులు, ప్లాస్టిక్, మెటల్ వస్తువులు వేరుచేసి స్క్రాప్ కు వేయాలి. పాడైన వస్తువులను సురక్షి           తంగా తరలించాలి. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలి. కాల్చవద్దని అధికారులు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులతో కూడిన కమిటీ జాబితా తయారు చేయాల్సి ఉంటుంది. పాఠశాలల ఆవరణలో చెత్త, చెదారం తొలగించాలి. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రం చేయాలి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట గదులు ఉంటాయి. వంట గదులలో తగినంత వెలుతురు ఉండేలా అగ్ని ప్రమాద నివారణ, గ్యాస్ సిలిండర్ ల లీకేజీ వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించాలి. పాఠశాలల గోడలపై ఆరోగ్య సంరక్షణ అంశాలకు సంబంధించి సందేశాల రూపంలో రాయాలి. అత్యవసర నెంబర్లను పాఠశాల ముందు సూచికలో రాయాలి. పాఠశాలల లో విద్యుత్ వైర్లు స్విచులు విద్యుత్తు పరికరాలు పనిచేయకపోతే తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలి. ట్యూబ్ లైట్ లు కూడా సక్రమంగా వెలిగేలా చూడాలి. ఎం సి బి లు అమర్చి ఎర్తింగ్ ఏర్పాటు చేయాలి. తీగలు వేలాడకుండా చూడాలి. ఈ పనులన్నీ పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. అక్టోబర్ 24 నుంచి 31 వరకు ఎస్ ఏ1 పరీక్షలు నిర్వహించారు. దీంతో కొన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభించలేదు. కొన్ని పాఠశాలల్లో కొనసాగుతుంది. నేటి నుంచి 5.0 ప్రత్యేక కార్యాచరణ మరింత ఊపందుకోనుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల , పీఎం శ్రీ తదితర పథకాలతో పాఠశాలల రూపురేఖలు మారాయి. ఎన్నో సౌకర్యాలను కల్పించుకోగలిగారు. దీంతో విద్యార్థుల సంఖ్య కూడా బాగా పెరిగింది. ఆంగ్ల మాధ్యమానికి విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చింది. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కొనసాగిస్తున్నారు. మెరుగైన ఫలితా లు సాధించేందుకు కృషి చేస్తున్నారు. అభ్యాస దీపికలను కూడా అందజేశారు. ఈ దీపికలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వార్షిక పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకునేందుకు ఉపయోగపడతాయి. ఈ క్రమంలోనే 5.0 కార్యాచరణతో ప్రభుత్వ పాఠశాలలకు మరింత మహర్దశ

# 108 అంబులెన్స్ లో పురుడు పోసిన సిబ్బంది

*మంథని ప్రభాతవార్త:*

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల మోనిక (28) ఆదివారం పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి వారి గృహంలోని డెలివరీ నిర్వహించడం జరిగినది.మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి,బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిట్టుపల్లి యూత్

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

*మంథని రూరల్ ప్రభాతవార్త:*

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలం బిట్టుపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉప అధ్యక్షుడు ధర్మల సతీష్, ప్రధాన కార్యదర్శి గా చేరుకుతోట భగత్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈసందర్భంగా సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పనిచేయాలని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు తొమ్మిది గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరిగిందని త్వరలో అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్ల సందీప్, గ్రామశాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్, ఉపఅధ్యక్షుడు గువ్వల రాజమల్లు చిలివేరి మల్లయ్య, తోట మల్లయ్య, తోట్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యో దేవుడా.. థార్ వాహనం రూపంలో వచ్చిన మృత్యువు

### .మృత్యువులోనూ వీడని ఏడడుగుల బంధం..
### వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
### థార్ వాహనం ఢీకొని దంపతుల దుర్మరణం
### థార్ వాహనం చెరువు కాలువలో పడితే మరణాల సంఖ్య పెరిగేది





**బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనాలో యువ దంపతులు ఇరువురు మరణించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై జరిగింది. మూడు సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని బోడుప్పల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో నివాసం ఉంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రానికి చెందిన గర్దాస్ ప్రశాంత్ (32) గర్దాస్ ప్రసూన (28) దంపతులు ఇరువురు ఆదివారం తమ బజాజ్ పల్సర్ టిఎస్ 08 జి ఎన్ 6604 వాహనంపై వరంగల్ జిల్లా పాలకుర్తికి అత్తగారి గ్రామానికి బయలుదేరి బీబీనగర్ మండల కేంద్రంలోని చెరువు కట్ట సమీపంలో జాతీయ రహదారి పక్కకి ఆగి ఉండగా మృత్యువు రూపంలో మహేంద్ర థార్ వాహనం టిఎస్ 08 జె ఎస్ 0044 వాహనం అతివేగంతో వెనకనుంచి ఢీకొట్టడంతో భార్యా భర్తలు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అతివేగంగా వచ్చిన థార్ వాహనం రహదారి పక్కన నిలబడి ఉన్న యువ దంపతులను అతివేగంతో ఢీ కొట్టడంతో బైక్ తోపాటు ప్రశాంత్ మృతదేహం సర్వీస్ రోడ్డుపై పడింది. అతని భార్య ప్రసూన మృతదేహం ఎగిరిపడి చెరువు కాలువలో పడింది. అతివేగంగా వచ్చిన థార్ వాహనం తో పాటు అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు తో పాటు వాహనం కూడా అతివేగంతో సర్వీస్ రోడ్డు పై పడి పల్టీ కొట్టి పూర్తిగా ధ్వంసం అయింది. ప్రమాదం సమయంలో వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో హెయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న వారు గాయాలతో బయటపడ్డారు.థార్ వాహనం చెట్టుకు ఢీకొని రోడ్డుపై పడింది. ప్రమాద స్థలంలో చెట్టు లేకపోతే నేరుగా మహేంద్ర థార్ వాహనం చెరువు కాలువలో పడితే మృతుల సంఖ్య మరింత పెరిగేది అక్కడున్న స్థానికులు అభిప్రాయ పడ్డారు. మృతి చెందిన ప్రశాంత్ మృతదేహంతో పాటు కాలువలో ఎగిరిపడిన ప్రసూన మృత దేహాన్ని స్థానిక పోలీసులు, ఎన్ డి ఆర్ ఐ బృందం వెలికి తీసి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. థార్ వాహనంలో ప్రయాణిస్తున్న వారిలో ఎన్టీఆర్ నగర్ ఎల్బీనగర్ కు చెందిన తంగలపల్లి షణ్ముఖ్, చెరుకు తోట కాలనీ చైతన్యపురి కి చెందిన దోర్నాల భార్గవ్, పద్మ నగర్ వరంగల్ కు చెందిన కొండ సాయిరీథ్ ఉన్నట్లు, వీరిలో ఒకరికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉన్నట్లు, మరో ఇరువురికి స్వల్ప గాయాలు అయినట్టు 108 సిబ్బంది తెలిపారు. క్షతగాత్రులను హయత్ నగర్ ప్రైవేట్ సన్ రైజ్ ఆస్పత్రికి బీబీనగర్ 108 లో తరలించారు. మూడు సంవత్సరాల క్రితం రాజాపేట మండల



కేంద్రానికి చెందిన గర్దాస్ ప్రశాంత్ తో వరంగల్ జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన ప్రసూన వివాహం జరిగింది. వీరికి ఇటీవల ఒక ఆడ సంతానం కలిగి శిశువు మృతి చెందినట్లు రాజంపేట గ్రామస్తులు తెలిపారు. ఈ యువ దంపతులు రాజపేట గ్రామంలో ఇటీవల ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కాగా ఆదివారం ఈ ఇరువురు పాలకుర్తి కి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో యువ దంపతులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ యం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం

### కమిషనర్‌తో కలిసి నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటన
### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ సిటీ నవంబర్ 2 ప్రభాతవార్త

వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. ఆదివారం వరంగల్ పరిధిలో వరద ప్రభావానికి గురైన ఎన్టీఆర్ కాలనీ రామన్నపేట సంతోషిమాత కాలనీ ఫేజ్ 1 ,ఫేజ్ 2 గంగ పుత్ర కాలనీ ప్రాంతాలలో పాటు డి ఆర్ నగర్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతాలలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా



మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన గృహాలను గుర్తించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని భారీ వర్షాల వల్ల ఏర్పడిన బురదతో పాటు చెత్త చెదారం వేగవంతంగా తొలగించాలని సూచించారు. వార్డు ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి అంచనా వేసి వాస్తవ సమాచారాన్ని అందజేయాలని అన్నారు. వరంగల్ ప్రాంతంలో 5 జేసిబిలు హన్మకొండ ప్రాంతంలో 6 జేసీబీలు, ట్రాక్టర్ ల సహాయంతో వరదతో ఏర్పడిన బురదను తొలగించడం జరుగుతుందని అన్నారు. హన్మకొండ ప్రాంతంలోని ప్రగతి నగర్ వివేక నగర్ కాలనీ ప్రాంతాల్లో వరద ప్రభావంతో ఏర్పడ్డ బురద వ్యర్థాలను తొలగించడానికి 3 జేసిబి లు హిటాచీ యంత్రాలను వినియోగించి ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తొలగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను భాస్కర్ పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

నెక్కొండ, నబంబర్ 2, ప్రభాతవార్త

నెక్కొండలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని నెక్కొండ మండల కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం విద్యరంగ, సామాజిక, ఆర్థిక సమస్యలపై ఉద్యమిస్తూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నవంబర్ 03, 04 తేదీలలో నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో దేశ, రాష్ట్ర రాజకీయాలపై, శాస్త్రీయ ఆలోచనపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సహోళ్ళ పై చర్చించి భవిష్యత్ లో చేపట్టబోయే పోరాటాల కార్యచరణ రూపొందించడం కోసం ఈ క్లాస్ లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ఆర్థిక, ఆర్థిక సహకారాన్ని అందించి వెన్నుదండగా నిలిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేరాలు-దారుణాలు

# విశ్వజనని సేవారత్న పురస్కారం అందుకున్న బత్తుల మల్లేష్ గౌడ్

చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :




సామాజిక రంగాల్లో స్వచ్ఛంద సేవలు అందిస్తున్నందుకు గానూ నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్ కు విశ్వజనని ఫౌండేషన్ సేవారత్న పురస్కారం 2025కు ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని శనివారం విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సినీనటుడు, మాజీ మంత్రి బాబుమోహన్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, ఫౌండేషన్ చైర్మన్, బొగ్గారపు బ్రహ్మానందంల చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు.అనంతరం మల్లేష్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించడం, కరోనా విపత్కర సమయంలో నిరుపేదలకు చేయూతనివ్వడం, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆర్థికంగా అండగా నిలవడం, యువతను ప్రోత్సహించడం వంటి ఎన్నో సేవలను గుర్తించి పురస్కారం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈపురస్కారంతో నాబాధ్యత మరింత పెరిగిందన్నారు. పురస్కారంకు ఎంపిక చేసిన ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్క్‌ను సందర్శించిన కలెక్టర్

వరంగల్/గీసుగొండ నవంబర్ 2 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద నాలాను, రాళ్ళమాటు చెరువు మత్తడిని పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను, వర్షపు నీరు నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగంలో బొల్లి కుంట, సంగ్నె గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్ లో చేరినట్టు అధికారులు వివరించారు. పరిశ్రమల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా నాలా రిటెనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంగ్నె మండలానికి వెళ్లే రహదారిలో కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం...



కోదాడ, నవంబర్ 2, ప్రభాతవార్త :

కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై, అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని, ప్రదేశం సమయం నిర్ణయించుకోవచ్చని, నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లేనని, నిజాయితీతో పరిపాలన చేస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని, అవినీతికి కేరాఫ్ గా పని చేసింది, సీఎం సహాయ నిధి చెక్కులు స్వాహా చేసింది ఎవరు..? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ధ్వజమెత్తారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు, సాండ్, లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు, రోడ్లకు, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, ప్రభుత్వ వైద్యశాల, ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా ప్రశ్నించారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయటపడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో ప్రజలు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారన్నారు. మీ పాలనలో విసిగిన ప్రజలు ఉత్తమ్ పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశం లో నల్లజాల శ్రీనివాసరావు, పారా వెంకటేశ్వర్లు, నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎండి ఖాజా మొయినిద్దీన్, రావెళ్ళ కృష్ణారావు, వంటి పులి శ్రీనివాస్, మల్లు వెంకటరెడ్డి మల్లు నాగిరెడ్డి, లైటింగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ జనని అవార్డు అందుకున్న సైదులు

మునగాల , నవంబర్ 2, ప్రభాతవార్త :

విశ్వ జనని ఫౌండేషన్ వారు సేవ వార్డుల ప్రధానంలో భాగంగా కారంగుల సైదులు కు అదించారు. ఈ సందర్భంగా సోషల్ ఆర్గనైజర్ గా పనిచేస్తున్న మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన కారింగుల సైదులు హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం హాల్ లో జరిగిన సమావేశంలో అవార్డు ప్రదానం చేశారు. ఈ

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు



నడిగూడెం, నవంబర్ 2, ప్రభాతవార్త:

నడిగూడెం శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 24వ వార్షికోత్స వ వేడుకలకు ముస్తాబయింది. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఈ వేడుకలను నిర్వహిస్తారు. ఈనెల మూడున ఉదయం సాయి వ్రతములు నిర్వహిస్తారు. నాలుగవ తేదీన సుప్రభాత సేవ, కాకడ హారతి, విగ్నేశ్వర పూజ, అఖండ సాయి నామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 5న మంగళ స్నానాలు, పంచామృతాలతో అభిషేకాలు. ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వార్షికోత్స వ వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## దెబ్బతిన్న రోడ్లతో ఇబ్బందులు

నడిగూడెం, నవంబర్ 2, ప్రభాతవార్త :

తుఫాను తాకిడికి మండలంలో రహదారులు దెబ్బ తినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నడిగూడెం గ్రామపంచాయతీ సమీపంలో ప్రధాన రహదారిపై గుంతలు పడటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఇప్పటికీ గుంతల్లో నీరు నిల్వ ఉంది. వాహనాలు వచ్చి వెళుతుండడంతో గుంతలు మరింత పెద్దవిగా తయారయ్యాయి. అదేవిధంగా స్థానిక ఎస్బీఐ ముందు కూడా రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. నిత్యము ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారిపై గుంతలు పడటంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. అదేవిధంగా నడిగూడెం చౌదరి చెరువు అలుగు పోయడంతో వరద ప్రవాహానికి బీసీ, ఎస్సీ కాలనీలో రహదారులన్నీ దెబ్బతిన్నాయి. చాకిరాల రహదారిపై కల్వర్టు దెబ్బతిన్నది. రత్నవరం గ్రామ ప్రధాన రహదారిపై కాజ్వే దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రత్నవరమం నుండి తెల్లబెల్లి గ్రామానికి వెళ్లే రహదారి కూడా కంకర తేలి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. పలు గ్రామాలలో అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. భీటీ రోడ్లపై కూడా పలుచోట్ల గుంతలు పడ్డాయి. అధికారులు దెబ్బతిన్న రోడ్లపై సర్వే చేసి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. మరమ్మతులకు చర్యలు చేపట్టనున్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

నడిగూడెం, నవంబర్ 2, ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా పంటలు దెబ్బతిని రైతుల నష్టపోయినందున రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ ఈ నెల మూడున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో రైతుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పత్తి, వరి పంటలు దెబ్బతిన్న నేపద్యంలో అధికారులు సర్వే జరిపి నష్టపరిహారము మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎకరానికి ఆహార పంటలకు 50 వేల రూపాయలు వాణిజ్య పంటలకు 75 వేల రూపాయలు , ఉద్యానవన పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహారం మంజూరు చేయాలన్నారు. సిసిఐ నిబంధనలను సడలించి రంగు మారిన పత్తిని, గుడ్డ పత్తిని, వరి ధాన్యాన్ని మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.




## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి : సిపిఐ



చిలుకూరు, నవంబర్ 2, ప్రభాతవా

ముంత తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల ఇదురు గాలుల తుఫాన్ తో వరి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చిలుకూరు మండలంలో రైతులతో కలిసి కిందపడిన పంట పొలాలను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి కొన్ని వేల రూపాయలు పెట్టుబడును పెట్టి పంట చేతికందే సమయానికి తుఫాన్ కారణంగా రైతులు నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు 25 వేల రూపాయలు చొప్పున ఎకరాకు అందించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పాలక ప్రభుత్వాలపై పోరాటం నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలోనాయకులు పిల్లుట్ల కనక య్య, మండవ అచ్చయ్య, కట్టెకోళ్ల నాగేశ్వరరావు, ఎస్. కె టైలర్ మోలానా, కొండ వీరస్వామి, నందిగామ సైదులు, సిద్దెల మనోహర్, పాల్గొన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి



మునగాల ,నవంబర్ 2, ప్రభాతవార్త

:క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్అన్నారు. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి కి ఈ నెల 5 న కోదండరామస్వామి కళ్యాణం సందర్భంగా న్యూ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు,తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఉపయోగ పడతాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి క్రీడాకారుడు, క్రీడా స్ఫూర్తి తో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరిసత్యనారాయణ , వీరబోయిన వినోద్ .వీరబోయిన శ్రీను .వీరబోయిన ముత్తయ్య. మిడిసెనమెట్ల. నరసింహారావు . కాశీ విశ్వనాథం .అల్లి చిన్న రామయ్య నరేష్ విజయ్ సతీష్.వీరబాబు .సాయి.మురళి .రామయ్య . వెంకటేష్ . నరేష్ మరియు న్యూ జనరేషన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వేటర్లు పంపిణీ

మోటకొండూర్, నవంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దిలావర్ పూర్ గ్రామంలో బియాండోనర్ సంస్థ సహకా రంతో ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో యాభై మంది విద్యార్థులకు చలికాలం స్వేటర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బియాం డోనర్ సంస్థ ఫౌండర్ శివమణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పిల్లల కోసం స్వేట ర్లు ,స్కూల్ బ్యాగులు, పంపిణీ చేస్తామని, దానితోపాటు విద్యార్థులకు హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తామని, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వ హించడం ఎంతో బాధ్యతగా భావి స్తామని అన్నారు. ఆక్షన్ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురపంగ శివలింగం మాట్లాడుతూ ఆక్షన్ఎయిడ్ సంస్థ జిల్లా లో సుమారు వెయ్యి మంది పిల్లలతో కలిసి పని చేస్తున్నదని, అందు లో భాగంగ పిల్లలచేత డ్రాయింగ్ వేయించడం, చైల్డ్ మెసేజ్ లు వ్రాయించడం, సాయంకాలం ట్యూషన్స్ నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. తద్వారా పిల్లలలో ఉన్న నైపు ణ్యాన్ని వెలికితీసి ప్రోత్స హించే కార్య క్రమాలు నిరంతరం జరుగుతాయని అన్నారు. ఈ పిల్లకు స్కూల్ బ్యాగులు, స్వేటర్లు అందజేయడం కోసం ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఆర్ పి ప్రతినిధులు చంద్రకళ, శోభారాణి లు సమన్వయం చేయగా బియాండోనర్ సంస్థ ప్రతినిధి మోలాలి, ఆక్షన్ఎయిడ్ ఎల్ఆర్పి కోఆర్డినేటర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికుల సంక్షేమమే లక్ష్యం..

### సొసైటీ నూతన చైర్మన్ గా పురుషోత్తం గౌడ్

*గరిడేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :*



మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చనగాని పురుషోత్తం గౌడ్‌ను సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం నూతన చైర్మన్ చనగాని పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ తెలిపారు. వారి జీవన స్థాయి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది అన్నారు. సొసైటీ ద్వారా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, బీమా ప్రయోజనాలు, భద్రతా పరికరాలు, తాటి ఈత చెట్లు సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ వృత్తికి గౌరవం పెరిగే విధంగా పనిచేస్తాం అని తెలిపారు. వైస్ చైర్మన్‌గా మండవ నాగేశ్వరరావు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగ్ వెంకటేశ్వర్ల గౌడ్, సొసైటీ డైరెక్టర్లుగా గుండు రమేష్ గౌడ్, గుండు వీరబాబు గౌడ్, తెల్లబాటి ఎర్రయ్య గౌడ్, పెండం వీరస్వామి గౌడ్, దొంతగాని అంజయ్య గౌడ్, నర్సింగ్ వీరాంజి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు తెలిపారు. ఎన్నికల కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, పోలంపల్లి ఆనందబాబు, మామిడి వెంకటేశ్వర్లు, అమరగాని బక్కయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, గుండు రాంబాబు గౌడ్, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



*.ఆలేరు, నవంబర్ 2, ప్రభాతవా*

నలభై ఏండ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని శారాజీపేట లో పదవతరగతి చదివిన 19851986 పూర్వ విద్యార్థులు సైదా బేగం, పాములపర్తి రాంచంద్రా రెడ్డి, దయ్యాల దేవేందర్ లు అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని శారాజీపేట లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చాలా ఏండ్ల అనంతరం కలుసుకున్న సందర్బంగా, చిన్న నాటి మధుర స్మృతులను, ఆనందాలను జ్ఞాపకం చేసుకున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్బంగా ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో తమ్మలి ఆశయ్య, కాంద్రా జు సత్తయ్య, చెన్నోజు శ్రీనివాస్, దోడ కొండయ్య, మద్దెల శ్రీనివాస్, నవనీత, స్వరూప, కళాభాయ్, సయ్యద్ అబ్బాస్, నారాగోని శ్రీనివాస్, యాదిరెడ్డి, జిల్లా మణెమ్మ, దూడల శ్రీనివాస్, చంద్ర ఋషి, బత్తుల కొండల్ రెడ్డి, దూడల జంగయ్య, ఏంపల్లి నీలెంధర్ రెడ్డి,, సాయిరెడ్డి మల్లారెడ్డి, హేమలత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ప్రచారం



*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్2*

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసంనాగార్జున సాగర్ నియోజకవర్గఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అది వారం జూబ్లీహిల్స్ లోని యూసఫ్ గూడ లో ఆయన తన అనుచరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ కు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నవీన్ యాదవ్ గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, ఎండి జానీ పాషా, మెరుగు శ్రీనివాస్, బొబ్బ రాజిరెడ్డి, ఐ త గోని. మధు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



*పెద్దవూర నవంబర్ 2: ప్రభాత వార్త*

మండలంలోని బట్ట గూడెం గ్రామంలోని శ్రీ ఇష్ట కామేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి సన్నిధిలో ఈనెల 5 జరగనున్న అయ్యప్ప మహా పడిపూజను విజయవంతం చేయాలని పూజ నిర్వాహకులు కూన్ రెడ్డి గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రామారావు తాంత్రిక గురుస్వామి మేల్ శాంతి చేతుల మీదుగా, సంగీత స్వరనిది నేషనల్ అవార్డు గ్రహీత రాజేష్ గురుస్వామి శ్రీ విజయ దుర్గ అయ్యప్ప భజన గానామృతం చే జరుగుతుందని తెలిపారు. గ్రామంలో గత 9 సంవత్సరాలుగా శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ప్రతిష్ట నుండి మహా పడిపూజకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా, పరిసర ప్రాంతాల నుండి అయ్యప్ప, ఆంజనేయ, శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సూరిభట్ల అనంతశర్మ, స్వాములు గాలి సైదిరెడ్డి, కత్తి ప్రభాకర్ రెడ్డి, ముత్యాల్ రెడ్డి, కాసర్ల శంకర్, కోన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, నక్కల రామాంజిరెడ్డి, విజేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, చెన్ను వెంకటరెడ్డి, గాలి లింగారెడ్డి, కూతటి దేశ్ కుమార్, పెరమాల శ్రీరాములు, మంద అశోక్, పొట్టేపాక శంకర్, బ్బోగారాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ వార్త

## ప్రజా నాయకులు రాం నారాయణ స్ఫూర్తితో పని చేయాలి



*త్రిపురారం నవంబర్ 2 ప్రభాతవార్త:.*

నిస్వార్థ ప్రజా నాయకులు ధూళిపాల రాం నారాయణ స్ఫూర్తితో పనిచేయాలని బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని దుగ్గపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన రాం నారాయణ 9 వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థా పనలో ఆర్థిక అసమానతల రూపకల్పనకు పాటుపడుతూ నిరుపేదల సంక్షేమం కొరకు నిత్యం పోరాడిన నిస్వార్థ ప్రజా నాయకులు రాం నారాయణ అన్నారు. రాజకీయాన్ని, పదవులను వ్యాపాప్రస్తుతర పరంగా వినియోగించుకునే ప్రస్తుత ప్రజలే సర్వస్వం ప్రజాసేవే పరమావధిగా భావించిన మహా నాయకుడు నేటి తరానికి ఆదర్శనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, జానయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, వెంకన్న, మట్టయ్య, యాదయ్య, ఉపాధ్యాయులువిష్ణుకుమార్ తదితరులు న్నారు.

## 9న జరిగే ధర్మసభను విజయవంతం చేయాలి.



*త్రిపురారం, నవంబర్ 2. ప్రభాతవార్త:*

ఎస్సీ ఎస్టీ బీసీ అనగారిన వర్గాల రాజ్యాధికారలక్ష్యమే ధ్యేయంగా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదిన జరగనున్న ధర్మసభ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ నరేష్ అన్నారు. ఆదివారం స్థానికంగా ధర్మ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 90 శాతం ఉన్న ఆయా వర్గాల ప్రజలకు రాజ్యాధికారంలో అందుకు తగిన సముచితమైన ప్రాధాన్యత లేదన్నారు. ఆయా వర్గాల ప్రజలను అగ్రవర్గాల వారు ఓటు బ్యాంకు గా మారి రాజకీయాలకు వినియోగించుకొని వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారన్నారు. దీనికి పరిష్కారం జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారమే పరిష్కారం అంటూ విషార దన్ మహారాజ్ నాయకత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ హక్కు!!ల రాజ్యాధికార సాధన జేఏసీ ఏర్పాటు అయిందన్నారు. ఆయా సామాజిక వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్మ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి జగన్, రవి, సతీష్ గౌడ్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులున్నారు.

# యాదగిరి కొండంతా భక్తజన సందోహం

*యాదగిరిగుట్ట, నవంబర్, 2, ప్రభాతవార్త:*

కార్తీక మాసం ద్వాదశి ఆదివారం సెలవు దినం కావడంతో యాదగిరిగుట్టకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుండి రాత్రి వరకు బట్ట జనంతో యాదగిరికొండ కిటకిటలాడింది. ఎక్కడ చూసినా భక్తులు బారులు చేరి మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన వాహనాల పార్కింగ్ లేక కిందనే వాహనాలను నిలిపివేశారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు మొక్కు కళ్యాణాలు తలనిలాలు లాంటి మొక్క పూజలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .ఉత్తరరాజగోపురం నందు ఏర్పాటు చేసిన దీపారాధన మండపంలో



భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు భక్తులకు



కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అకాల వర్షంతో పత్తిరైతులు ఆగమాగం

**....రంగుమారడం,మొలకెత్తడంతో అయోమయంతో పత్తి రైతులు**

**.....పెట్టుబడులైనా వస్తాయో లేదోనని దిగులు**

*చండూరు రూరల్,2నవంబర్,ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వర్షాలతో పత్తిపంట తడిచి రంగుమారడం మొలకెత్తడంతో పత్తిరైతులు ఆంధోళన చెందుతున్నారు. చండూరు మండలంలోని పలు గ్రామాల్లో భారీగా వర్షంపపడటంతో పత్తిపంట తడిసిముద్దయింది.పత్తి తీయడానికి కూలీలు దొరకక ఇబ్బందులు రైతులు పడుతున్నారు.పత్తి తీయకుండా అలాగే ఉండటంతో తడిసి రంగుమారడం,కొంతమేర కిందపడి మొలకెత్తుతున్నాయి.దీంతో పత్తి ఏరడానికి పూనుకున్న రైతులకు ముద్దయిన పత్తిని ఏరితే ఆరబెట్టడానికి స్థలంలేక నానా అవస్థలు పడుతున్నారు. తుఫానువల్ల 15రోజులనుండి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో చాలా నష్టపోతున్నామని ఆవేధన చెందుతున్నారు.పెట్టుబడులు కూడా వస్తాయో



రావోనని చేసిన అప్పులుఎలా తీర్చాలో తెలియక అయోమయంలో ఉన్నామన్నారు..చేనుమీది పత్తిపంటను తీసి అమ్ముకోవడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.పత్తి పంట తడిపోయి ఆర్థికంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాల కారణంగా పత్తిని ఏరే పరిస్థితి లేదని,పంటమీదే మొలకెత్తుందని రైతుల గుండెల్లో గుబులు నెలకొంది.పత్తిని సిసిఐ కేంద్రాల్లో అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌ను రైతు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వస్తుంది.దళారులకు తక్కువ రేటుకు పత్తిని అమ్ముకుంటే ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,ఈ యాప్‌ను తప్పనిసరిగా చేసుకోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు.ఈ యాప్‌ను మొబైల్ నెంబర్,ఓటిపి ద్వారా లాగిన్ ఓపెన్ చేయాలి.ప్రతిరైతు యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.ఈ స్లాట్ బుక్ చేసుకుంటే ఒక డేట్ వస్తుంది.అలా పత్తిని సిసిఐ కేంద్రాలకు తీసుకెళ్లి అమ్ముకోవాల్సి ఉంటుంది.అదికూడా తేమ శాతం 8నుంచి 12లోపే ఉంటేనే అమ్మడానికి వీలుంటుంది.,సిసిఐ కేంద్రాలలో విక్రయిస్తేనే మద్దతుధర లభిస్తుంది.లేదంటే దళారులు తేమ,రంగుమరిందని తదితర కారణాలతో తక్కువధరతో పత్తి రైతులను మోసం చేసే అవకాశం ఉంది.తడిసిన పత్తిని ఆరబెట్టడానికి స్థలంలేకపోవడం,ఆరబెట్టడానికి అదనపు భారం పడుతుందని,ప్రైవేట్ వ్యక్తులవద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చిపండించిన పత్తిపంట చేతికిరాక,వచ్చినా తడిసినపత్తిని సరైన ధరకు విక్రయించలేక రైతన్నలు తలలు పట్టుకుంటున్నారు.ప్రభుత్వం షరతులు సడలించిన పత్తిని సిసిఐ కేంద్రాలలో కొనుగోలు చేయాలని,ఆర్థికంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని పత్తిరైతులు కోరుతున్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానానికి వచ్చే భక్తులను నిండా ముంచుతుర్రు.

**..ఒక కొబ్బరి కాయ గుప్పెడు తులసి 100రూ.లక అమ్ముతున దుకాణదారులు..**

**దేవస్థాన పరిసరాల్లో అనుమతులు లేకుండా కొబ్బరికాయల మాఫియా దందా.... దేవస్థాన అధికారులతో కుమ్మక్కైన వర్తక సంఘం వ్యాపారులు...**

*యాదగిరిగుట్ట, నవంబర్ 02,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారితో పాటు శ్రీ రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం కార్తీక దీపాలను వెలిగించి పునీతులవుతుంటారు. ఈ కార్తీక



మాసంలో ప్రతినిత్యం భక్తులతో కోలాహలంగా యాదగిరి కొండ కిటకిటలాడుతుంది. ఈ నేపథ్యంలో ఒక కొబ్బరి కాయ గుప్పెడు తులసిని వేసి 100రూపాయలకు అమ్ముతూ భక్తులను నిండా ముంచుతుర్రు దుకాణదారులు. అంతే కాకుండా కొండ కింద పార్కింగ్ గ్రౌండు వద్ద దేవస్థానం పరిదిలో దేవస్థాన అనుమతి లేకుండా కొబ్బరి కాయలు అమ్ముతూ వ్యాపారాని కొనసాగిస్తూన ప్రవేంట్ వ్యక్తులను కట్టడి చేయాలనీ భక్తులు కోరుతున్నారు. ఒక్క కొబ్బరి కాయ గుప్పెడు తులసి 100 రూపాయలకు విక్రయించడం వల్ల భక్తులపై భారం పడుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మొక్కుబళ్ళు చెల్లించుకోలేని పరిస్థితి యాదగిరిగుట్ట దేవస్థానంలో నెలకొంది. కొండ కింద దేవస్థానం వారే నేరుగా కొబ్బరి కాయల దుకాణాలు ఏర్పాటు చేసి దేవస్థాన సిబ్బందితో తక్కువ ధరలకు విక్రయించి భక్తులపై భారం పడకుండా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన గతంలో ఈవోగా విధులు నిర్వర్తించిన భాస్కర్ రావు భక్తుల సౌకర్యార్థం కొబ్బరి కాయల దుకాణాలకు రెండు కొబ్బరికాయలు 80 రూపాయలకు టెండర్ల నిబంధనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేసి అంతకు మించి ఎక్కువ ధరలకు అమ్మితే టెండర్ రద్దు చేసేల చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం మరెన్నో కార్యక్రమాలను చేపట్టి భక్తుల నుంచి మన్ననలు పొందారు. కాని ఇప్పుడు ఈవో గా వేంకట రావు వచ్చిన తరువాత పూర్తిగా కొండపైన ఉన్న దుకాణాలకు ధర పట్టికల బోర్డులు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా విపరీతమైన ధరలకు కొబ్బరి కాయలు అమ్ముతూ భక్తులను నిండా ముంచుతూ డబ్బులను దండుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో యాదగిరిగుట్ట దేవస్థానానికి భక్తుల రాక కూడా తగిపోయిన పరిస్థితి నెలకొంది. దుకాణదారులతో అధికారులు కుమ్మక్కైన సంగతి కళ్లముందు కనబడుతున్న ఈవో వెంకట రావు పట్టించుకోకపోవడంతో భక్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈవో వెంకట రావు తూతూ మంత్రంగా నిర్ణయాలు తీసుకోకుండా దుకాణాలకు ధరల పట్టికలను ఏర్పాటు చేసి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే జైవీర్ ప్రచారం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 2:*

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో యూసుఫ్ గూడ డివిజన్లో నాగార్జునసాగర్ ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రచార నిర్వహించారు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, చింతల చంద్ర రెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మజాహార్ మొయినుద్దీన్, పొదిల కృష్ణ, మదన్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గౌస్, రాజేందర్ రెడ్డి, జగన్, భానుచందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, అమరేందర్ రెడ్డి, రంజిత్, సింగారపు నాగేష్, పోలే మధు, అంజి,విగ్నేష్, లింగారెడ్డి, రజిని తదితరులు పాల్గొన్నారు.






## ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు



*చండూరు రూరల్,2నవంబర్,ప్రభాతవార్త:*

మండలంలోగల కస్తాల గ్రామానికి చెందిన ఆకారం మల్లయ్య,అతని భార్య యాదమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో,ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న సూచన మేరకు స్పందించినకస్తాల గ్రామ బిఆర్ఎస్ నాయకలు ఆదివారం బాధిత కుటుంబానిఇక 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఆకారం మల్లయ్యకుటుంబానికి దాతలు ముందుకువచ్చి ఆర్థికసహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,సింగిల్‌విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు,గ్రామశాఖ అధ్యక్షులు దోటి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన వెంకటేశం,మాజీ ఉపసర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు,జాల వెంకన్న,సరిపెల్లి రమేష్,మాజీ వార్డు నెంబర్ జాల రామ కృష్ణ,ఆకారపు శ్రీకాంత్,గంటకంపు విజయ్,ఆమలూరి రవికుమార్,గాలెంక రాంబాబు,ఆమలూరి అశోక్,గాదెపాక జంగయ్య,దాసరి శ్రీనాథ్,దాసరి శ్రీను,ఆకారపు వెంకన్న,కట్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

*రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశం (43) అప్పుల భాధలు భరించలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వెంకటేష్ భార్య మాచర్ల సుమలత ఆదివారం పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం ఎస్సై అనిల్ కుమార్ వివరాలు చెప్పారు. ఈనెల 1వ తేదీన తన భర్త వెంకటేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగినట్లు, ఇది గమనించిన వెంకటేష్ తల్లి ఆగు రాములమ్మ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు చెప్పారు. తనకున్న అప్పుల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు.

## విద్యుత్ షాక్ తో రెండు ఆవుల మృతి

*తుర్కపల్లి ,నవంబర్ 2 ప్రభాతవా*



విద్యుత్ షాక్ తో రెండు ఆవులు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రా మంలో జరిగినది.గ్రామానికి చెందిన రైతు పిన్నపురెడ్డి సుధీర్ రెడ్డి కు చెందిన రెండు పాడి ఆవులు ఉదయం తన వ్యవసాయ వద్ద మేతకు తీసుకెళ్లి మేస్తుండగా విద్యుత్ వైర్ తగిలి ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి.ఒక్కొక్క ఆవు సుమారు 80 వేల రూపాయల విలువ ఉంటుందని రైతు ఆవేదనకు గురయ్యారు.గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని రైతుకు తగిన నష్టపరిహారం ప్రభుత్వం, విద్యుత్ అధికారులు అందజేయాలని డిమాండ్ చేశారు

# సీసీఐ కేంద్రాల్లోనే పత్తికి మద్దతు ధర

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** సీసీఐ కేంద్రాల్లోనే పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులు ప్రైవేటు వ్యాపారులు, దళారులను నమ్మి పత్తిని విక్రయించొద్దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని కావేరి జిన్నింగ్ ఇండస్ట్రీస్, ఆరెగూడెం గ్రామ శివారులోని ప్రగతి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీఐ కేంద్రాల్లో ప్రభుత్వం పత్తికి క్వింటాకు రూ.8,110 కనీస మద్దతు ధర చెల్లిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమశాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. రైతులు మార్కెట్ కు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోళ్లలో పారదర్శకత కోసం ఈ ఏడాది ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశపెట్టిందని, రైతులు ముందస్తుగా యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కార్యదర్శి వేముల రవీందర్ రెడ్డి, సీపీవో ధర్మాలా, డైరెక్టర్లు సప్పిడి సంజీవరెడ్డి, బోయ వెంకటేష్, కరంటోతు శంకర్ నాయక్, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి మేనేజర్ సంతోష్, జిల్లా శ్రీనివాస్ సిబ్బంది నాగ మల్లేశ్వర్ రావు, ప్రభాకర్ నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మారగోని ఆంజనేయులు, నీలకంఠం లింగస్వామి, వనమా వెంకటేశ్వర్లు, వలిగొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## బస్సులో మర్చిపోయిన చరవాణిని ప్రయాణికుడికి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది



**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** నల్గొండ నుంచి భువనగిరి వెళ్తున్న ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు మర్చి పోయిన చరవాణిని ఆర్టీసీ సిబ్బంది సురక్షితంగా తిరిగి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే నల్గొండ నుండి భువనగిరి వెళ్తున్న బస్సులో ఓ ప్రయాణికుడు నార్కట్‌పల్లి వరకు టికెట్ తీసుకుని ప్రయాణించాడు. నార్కట్‌పల్లికి రాగానే డిపో వద్ద బస్సు దిగాడు. కొద్దిసేపటికి తన చరవాణి లేక పోవడంతో బస్సులో మరిచి పోయినట్లు గుర్తించాడు. వెంటనే నార్కట్‌పల్లి డిపో కంట్రోలర్ రవీందర్‌కు విషయం తెలియజేశాడు. ఆయన చిట్యాల ఆర్టీసీ కార్గో నిర్వాహకుడు పొలిమేర దశరథకు సమాచారం అందించారు. బస్సు చిట్యాలకు చేరుకున్న వెంటనే కండక్టర్ బస్సును పరిశీలించగా చరవాణి సీటు క్రింద లభించింది. ఆచరవాణిని కార్గో నిర్వాహకుడు దశరథ ప్రయాణికుడికి సురక్షితంగా అందజేశారు. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ, సేవాభావానికి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# యువజన సమస్యలపై నిరంతరం పోరాటం

## డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్



**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :** యువజన సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విప్లవ వీరుడు భగత్‌సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామశాఖ గౌరవాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీను జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మల్లం మహేష్ మాట్లాడుతూ యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, దేశభక్తితో నిండిన యువశక్తిని సక్రమ దిశగా నడిపిస్తున్న సంస్థగా డీవైఎఫ్ఐ నిలుస్తోందన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన యువజన సంఘం డీవైఎఫ్ఐ అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువతకు మార్గదర్శకంగా, ఉద్యమాల సారథిగా డీవైఎఫ్ఐ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. 1980 నవంబర్ 1 నుండి 3 వరకు పంజాబ్‌లోని లూధియానాలో డీవైఎఫ్ఐ ఆవిర్భవించిందని, దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన అనేక మంది నాయకుల త్యాగాలతోనే ఈ సంస్థ దేశవ్యాప్తంగా బలంగా ఎదిగిందని గుర్తుచేశారు. మా దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వం అనే దృఢనిశ్చయంతో దేశభక్తిని నింపిన యువతతో డీవైఎఫ్ఐ ముందుకు సాగుతోంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, గోలి సాయికిరణ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్, మెరుగుమల శ్రీశాంత్, అరూరి కిరణ్, బొంగు నరేందర్, సైదులు, నాని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** కాజీపేటలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారని గ్లోబల్ శోటో కాన్ కరాటే దో ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. వివిధ సంవత్సరాల విభాగాలలో కటాస్ లో ఎస్కే సాదుల్లా బాబా, జున్ను, కావ్య, జి. నక్షత్ర, సిహెచ్ సాయి చరణ్, పి. సహస్ర, పి. నిసి, పి. కిరణ్, అమన్ లకు గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. కాగా 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థులను కరాటే మాస్టర్ జలీల్ ను పలువురు విద్యాభిమానులు, క్రీడాభిలాషులు అభినందించారు.

## ఆర్టీసీ సంస్థ కార్మికుల శ్రమ దోపిడి తగ్గించాలి


### -- ఆర్టీసీ జేఏసి కో కన్వీనర్ టి. థామస్ రెడ్డి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ఆర్టీసీ సంస్థ చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీని తగ్గించాలని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్ టి. థామస్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో కన్నా ఆర్టీసీ కార్మికుల శ్రమ దోపిడి ప్రస్తుత కాలంలో పెరిగిందని, ఎంతో మంది కార్మికులు అధికారుల ఒత్తిడి వల్ల మానసిక శారీరక సమస్యలతో బాధపడుతూ ఇబ్బందులు పడుతూ విధులు కొనసాగిస్తున్నారన్నారు. ఎంతో మంది డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు మానసిక ఒత్తిడి వల్ల మరణిస్తున్నారని అన్నారు. గతంలో హైర్ బస్సులతో ఆర్టీసీ ప్రైవేటు పరం చేయాలని చూసినా అప్పటి ప్రభుత్వాలను కార్మిక సంఘాలు అడ్డుకోవడం ద్వారా ఆగిపోయాయని, నేడు ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలే ప్రైవేట్ పరం అయ్యాయని అన్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికులు చేయవలసిన పని గంటలకన్నా ఎక్కువ పని గంటలు కార్మికులతో చేయిస్తున్న సంస్థ వారికి వేతనాలు ఇవ్వడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. మహాలక్ష్మి పథకం పెట్టడం ద్వారా కార్మికులకు ఒత్తిడి పెరిగిందని, మహిళల టికెట్ల డబ్బులు సంస్థకు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల సంస్థ తీవ్రత తీవ్రమైన నష్టాల్లో ఉందని అన్నారు. ఆర్టీసీ అధికారులు జీరో టికెట్ కాకుండా డబ్బులుఎన్ని తెచ్చావు ఎందుకు తేవడం లేదు అంటూ కండక్టర్లను ఒత్తిడి చేయడం వల్ల వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసి చైర్మన్ టిఎస్ సింగ్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, ఆగయ్య, సమ్మిరెడ్డి, వెంకటరెడ్డి, రాజమౌళి, సారయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన మాజీ ఎంపిపి

**వీణవంక, ప్రభాత వార్త:**



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్ మహా నగరంలో మృతి చెందారు. ఆదివారం వీణవంక మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి హైదరాబాద్ లోని హరీష్ రావు గృహానికి చేరుకొని, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆయన తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఘనంగా బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద ఆదివారం ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్ మాట్లాడుతూ బల్మూరు వెంకట్ 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం లో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యంగా ఉన్న సమయంలో పార్టీకి జీవం పోసి కార్యకర్తలను ఆదుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉంది అని ధైర్యం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవాలయ డైరెక్టర్ రేక్కల నారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ ఇంచార్జీ బోయిని హనుమాన్, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, కొండ తిరుపతి, ఇనగాల బిక్షపతి, పాక రాజు, లింగయ్య, శ్రీనివాస్, వెంకటేష్, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, రజినీ, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త**





జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027 జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి.ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు




జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యు మరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ. ల్కీ ద్రోణార్జున. సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజ



**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది కార్యక్రమంలో కొంపెల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులు, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ ఇల్లెందుల సంధ్యా, ఇల్లందుల మణెమ్మ, కొత్త శోభ, మీలా పావని, రెడ్డిపల్లి వెంకటమ్మ, సైదమ్మ, దోరెపల్లి పద్మ, సుంకర బోయిన యాదమ్మ, శోభ, గుండు రూప, పోగుల పూలమ్మ, రాపోలు లక్ష్మి, చేగొని లక్ష్మి, వెంకటమ్మ, రాజ్యలక్ష్మి, శ్రీరామ సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్ కోమటి భాస్కర్ వోరుగంటి రమేష్ ఉన్నారు.

# స్థానికులకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త:** పరిశ్రమలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ పరిశ్రమను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ లతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పరిశ్రమలోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు కావడం శుభపరిణా మమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించబడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ఫాబెక్స్ వంటి సంస్థలు ముందుకు రావడం హర్ష ణీయమని, ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమ యాజమాన్యం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పరిశ్రమ విజయవంతంగా అభివృద్ధి చెంది మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి జ్ఞాపికను బహు కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిర్వాహకులు బోడేపూడి అప్పారావు, చావ మాధవరావు, వేణుమాధవన్, రమణరాజు, సాయి, నిఖిల్, ఎమ్మెల్యే వేముల తనయుడు వేముల విపుల్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, అంతటి నర్సింహ గౌడ్, మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్, జినుకల లింగస్వామి పాల్గొన్నారు.

# మల్లూరు ఆలయంలో కార్తీక మాసం పూజలు

**మంగపేట నవంబర్ 2, ప్రభాతవార్త.**

ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల ప్రకారం కార్తీకమాసం సందర్భంగా మంగపేట మండలంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, మల్లూరులో కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ఆదివారం మహిళలకు వాయినం జాకెట్ ముక్కలు, తమలపాకు, పోక, ఖర్జూరా, గాజులు ప్రమీదలు, ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్. మహేష్ ఆలయ అర్చకసిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కిసాన్ సేల్

## మండల అధ్యక్షుడు పల్లపు వెంకన్న



**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ అధ్యక్షులు పల్లపు వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వర్షాలకు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసినవి గత నాలుగు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారంగా కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకిసాన్ సేల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి . జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తో కలిసి నల్గొండ పర్యటనతో పాటు తిప్పర్తి మండలం లో కూడా పర్యటిస్తారని. రైతు సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు

# పిన్నపురెడ్డి ధర్మారెడ్డి మృతికి మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ నివాళులు

**కట్టంగూర్,నవంబర్ 2, ప్రభాతవార్త,**



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కలిమేర మాజీ సర్పంచ్ పిన్నపు రెడ్డి నర్సి రెడ్డి తండ్రి పిన్నపురెడ్డి ధర్మారెడ్డి దశ దినకర్మ కార్య క్రమానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీరెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, మాజీ సర్పంచ్ బోడ సరిత యాదగిరి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సకల ఆత్మల స్మరణ పండుగ

**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**

ప్రపంచ క్రైస్తవులందరు మరణించినవారి ఆత్మలు పరలోకం చేరాలని వారి సమాధుల దగ్గర ప్రతి ఏడాది నవంబర్ 2 వ తారీకున సమావేశమై ప్రార్ధనలు నిర్వహించడం సాంప్రదాయం. అందులో భాగంగా వివిధ ప్రాంతాలలో స్థిరపడిన చిన్నపురి గ్రామస్తులందరు వారి గ్రామానికి చేరుకుని వారి పూర్వీకుల సమాధుల వద్ద క్రొవ్వొతులు పూలమాలలు సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించారు.విచారణ గురువులు ఫాదర్ కాల్వ లీనో ఆధ్వర్యంలో గ్రామస్తులంతా గత వారం రోజులుగా సమాధుల ఆవరణ శుభ్రపరచి పండుగకు సిద్ధం చేశారు. గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్ధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంక ప్రవీణ్, ప్రసాద్, ఆంథోనీ కామినేని అలెగ్జాండర్, శాంసన్, ప్రవీణ్, మరయ్య,రాయప్ప సుధాకర్, భాస్కర్, ప్రణయ్, శ్యామ్ విజయ్, బాలరాజు, సుధీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అణగారిన కులం నుంచి ప్రపంచస్థాయికి ఎదిగిన మహనీయుడు

*బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త*

:ప్రపంచ మేధావి, భారతరత్న, ఆర్థిక, సామాజిక తత్వవేత్త భారతదేశానికి దశా దిశా చూపిన మార్గదర్శి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన కులం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడని బీబీనగర్ ఎస్ఐ కృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి 20వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ కృష్ణయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ



అధ్యక్షులు కాడిగళ్ల బాబు, మాజీ సర్పంచ్ శివగల్లా ఇస్తారి, నాయకులు మొలగరం పాండు, చిన్నగల్ల అశోక్ బుషపాక మల్లేష్, చిన్న గళ్ళ లింగస్వామి, రంగకృష్ణ వేణి గోపాల్ గౌడ్, చింతల సుదర్శన్ రెడ్డి, కనకబోయిన రాజ మల్లేష్, కడెం పాండు, గోపి లక్ష్మణ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంద ఉప్పలయ్య, చిన్నగల్ల గణేష్, కాడిగళ్ల భూపాల్, కడెం సాయి ప్రసాద్, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, బొడ్డు భాస్కర్, శివ బాబు, లక్ష్మీ మ్మనారాయణ, మంద భాస్కర్, శ్రీరాములు, రాజు, బాబు, ఆనంద్, ముఖేష్, భరత్, రాము గౌతమ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థి భాస్కర్ కు ఆర్థిక సహాయం

*బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 2006 07 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సంక్షేమ సంస్థ ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తమ పూర్వ విద్యార్థి భాస్కర్ ప్రమాదానికి గురైన నేపథ్యంలో సంస్థ నుండి వ్యవస్థాపకులు ఉపాధ్యాయులు సలీం 43,116 రూపాయలు, భాస్కర్ స్నేహితులు కలిసి 16,400 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ తనకు హార్దికం సహాయం చేసిన ప్రతి ఒక్కరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంస్థ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ నిదర్శనం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలిస్తే ప్రతి గ్రామం కేరళ అవుతుంది

:సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

*రామన్నపేట, నవంబర్ 2 ప్రభాతవాక్తమ్యూనిస్టులకు*

అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ రాష్ట్రంలో నిరూపించి చూపామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.వెల్లంకి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం 64వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు అందించి తీవ్ర పేదరికన్ని జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సంగర్వంగా ప్రకటించిందని, బీజేపీ అధికారం ఉన్న భారతదేశం బంగ్లాదేశ్ కన్నా కింది స్థాయికి వెళ్లిందని ఇదే కమ్యూనిస్టులకుబీజేపీకి ఉన్న తేడా అని అన్నారు. అందుకే తాత్కాలిక తాయిలాలు కాకుండా శాశ్వతంగా ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం కోసం సిపిఎం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేసి అమలుకాని హామీలిచ్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న బూర్జువా పాలకులకు ఇది




చెంప పెట్టు లాంటిదని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచే కమ్యూనిస్టులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతీ గ్రామం ఓ కేరళలా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు, బర్ల బాబురావు, కర్రే బాలయ్య, పున్న దత్తద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకేం నాగరాజు, అవనగంటి హరీష్, తాటిపాముల మహేష్,బిక్షం, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన కుంభం

*భువనగిరి రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బెంగళూరులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నవంబర్ 7న హైటెక్స్ లో జరుగబోయే తన కుమారుని వివాహ వేడుకకు హాజరు కావాలని వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.

## వాత్సల్య లో స్నాతకోత్సవ వేడుకలు

*భువనగిరి రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త*



:భువనగిరి మండలం అనంతారంలోని వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాత్సల్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు వాత్సల్య ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ దరిపల్లి అనంతరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాలలో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు దేశ, విదేశాలలో స్థిరపడ్డారని, తమ విద్యార్థులకు ఆస్ట్రేలియా దేశంలోని మైటే అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క టాఫే(గితిసీని) ప్రోగ్రామ్ ద్వార శిక్షణని ఇచ్చి అక్కడి పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని కోరారు. కళాశాలలో నిత్యం జరుగుతున్న వేడుకలకి వాత్సల్య పూర్వ విద్యార్థులనే ముఖ్య అతిథులుగా పిలుస్తూ వారి ద్వార విద్యార్థులకు ప్రేరణ కలిగించి, స్ఫూర్తిని నింపుతున్నామని అన్నారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్మెంట్ల లో మా విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఉంటుందని, డిప్లమా అయిపోయిన విద్యార్థులు వివిధ విద్యా సంస్థలలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని వారి డిగ్రీ పూర్తయిన వెంటనే జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చే విషయంలో వాత్సల్య కళాశాల ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. పూర్వ విద్యార్థి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి మాట్లాడుతూ వాత్సల్యలో ఇంజనీరింగ్, పీజీ విద్యాభ్యాసం పూర్తి చేశానని ఈ విషయాన్ని మీకు తెలియజేయుటకు నాకు ఎంతో గర్వంగా ఉందని,“విద్య అనేది కేవలం డిగ్రీ కాదని, జీవితాన్ని మార్చే ఒక శక్తివంతమైన సాధనం.“గతానికి వారధిగా, భవిష్యత్తుకు మార్గదర్శిగా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.వాత్సల్య కళాశాల ప్రిన్సిపల్ బివి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, రామాంజనేయులు, నాగ మల్లేష్, శృతి, అనూష, రేఖ, వెంకట్, పరమేశ్వరి, నర్మద, బసవరాజు, నాన్ టీచింగ్ స్టాప్ గోపాల కృష్ణ, స్నాపిక, కావ్య, కల్పన, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కళ్లెం ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభాకర్ కుటుంబానికి గ్రామానికి చెందిన మంద భాస్కర్ ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద ఉప్పలయ్య, మంద భూపాల్, శివగళ్ళ భుజగేందర్, శివ గళ్ళ రాజు, మంద కృష్ణ, ఎడ్ల బాబు, శివగళ్ళ గౌతం తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టినట్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పదో విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం ఒక ప్రైవేటు పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి మునుగోడు ఎమ్మెల్యే నివాళులర్పించి ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాబిన్ లో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు. కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడానికి స్థానిక నాయకులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డీ, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.





# రాజ్యాంగ సవరణతోనే బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత

మిర్యాలగూడ, నవంబర్ 2. ప్రభాతవార్త:



జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ,ఉపాధి, రాజకీయంగా బీసీలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత వస్తుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ స భ, రాజ్యసభలతో పాటు వాటి అమలుకు కృషి చేయడంతో పాటు రాష్ట్రపతి ఆమోదం పొందేలా చూడాలన్నారు. పార్లమెంటు చేసిన చట్టాలను న్యాయస్థానాలు తిరస్కరించలేవని ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చలేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలన్నారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే విషయంలో పార్లమెంటులో ప్రస్తావించేలా తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్షాన్ని కేంద్రానికి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఏడుకొండలు, కోల వెంకన్న, వేముల లాలు, శ్రీనివాస్, సతీష్ కుమార్ తదితరులున్నారు.




## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

మిర్యాలగూడ. నవంబర్ 2 ప్రభాతవార్త



కార్తీక మాస ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని హన ుమాన్ పేట శిరిడి సాయిబాబా మందిరంలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రత పూజ లను నిర్వహించారు. ఆల య ప్రధాన అర్చకులు గోవింద్ పాండే ఆధ్వర్యంలో స్వామివారి కి ధూప దీప నైవేద్యాలతో శతనయన స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దయాకర్, నీలా పాపారావు, పెండ్యాల పద్మ, గంధం సైదులు, వంతుల శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్, విజయ, కీర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మి వేడుకలు

మిర్యాలగూడ, నవంబర్ 2. ప్రభాతవార్త:.



పరమత సహనానికి ప్రతీకగా సమైక్యవాదంతో నిర్వహించే గ్యార్మి పండుగ వేడుకలు ఆదివారం మున్సిపల్ కాంప్లెక్స్ లైట్ వెహికల్ మోటార్స్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే గ్యార్మీ ని వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, రి జా సయ్యద్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సైద్, ఏఐటియూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయి ద్, యూనియన్ అధ్యక్షులు ఖయ్యూం, అజ్గర్ అలీ, చోటు, వెంకన్న, జానయ్య, రాజు, షఫీ, గోపానాయక్ తదితరులున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు జంగిలి రవికుమార్ యాదవ్ అన్నారు. మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో నేలకొరిగి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి పేఛీ లు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 30000 /ల పరిహారం అందించాలన్నారు. ఆయన వెంట పులి విద్యాసాగర్, రైతులు ఉన్నారు.

## సంగెంలో గుప్త నిధుల తవ్వకాల కలకలం

తుంగతుర్తి. నవంబర్ 2. ప్రభాతవార్త:

సంగెం గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ఆదివారం గ్రామస్తులు తెలిపారు .ఎస్సీల సమాధుల వద్ద రెండు రాతి గుండ్ల మధ్యలో వ్యక్తులు నిమ్మ కాయలు కోసి, కొబ్బరికాయలు కొట్టి, పసుపు కుంకుమ చల్లి పూజలు చేసిన తర్వాత తవ్వకాలు జరిపారు . సుమారు నాలుగు అడుగుల లోతు గుంతను తవ్వారు. అధికారులు, పోలీసులు విచారణ చేపట్టి తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు..

## కొనసాగుతున్న అయ్యప్ప అన్నదానం

మిర్యాలగూడ. నవంబర్ 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో 12వ రోజు అన్నప్రసాద వితరణ కొనసాగింది. ఆదివారం జరిగిన పూజల్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాలధారణ చేసిన స్వాములకు అన్నదానం ప్రారంభం చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , మాధవి దంపతుల 30వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది అయ్యప్ప స్వాములకు మండల కాలం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భక్తులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, నాయకులు గొట్టుముక్కల లక్ష్మ ్మణ్, శ్రీనివాస్ రాథోడ్ , నాయుడు గురు స్వామి, నాగరాజు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతోపంటనష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమేనష్టపరిహారం అందించాలి

తుంగతుర్తి. నవంబర్ 2.ప్రభాతవార్త:



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో మునిగిన, నేలకొరిగిన రైతుల వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షం పడడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చి సర్వే చేయించి వరి పంటకు ఎకరాకు రూ.25వేల చొప్పున, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారంఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నోటికాడికి వచ్చిన పంటను ఐకేపీ కల్లాల్లో పోస్తే వర్షానికి తడిసి మొలకెత్తుతున్న కాంటాలు ప్రారంభించడానికి అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐకేపీ కేంద్రాల్లో వడ్లను తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రోడ్లు తెగి పోవడం, గుంటల ఏర్పడడం జరిగిందని అలాంటి వాటిని ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష చేసి వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, రేగటి ఎల్లయ్య, జటంగి బక్కయ్య, ఆకారపు రమేష్, కొల్లూరి లింగయ్య, కోరుకొప్పుల ఉప్పలయ్య, జటంగి బక్కయ్య, గడ్డం సూరయ్య, కోటమర్తి సైదులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

తుంగతుర్తి. నవంబర్ 2. ప్రభాతవార్త



కార్యకర్తలకు అండగా ఉంటానని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందు వినోద్ తల్లి సందు ఎల్లమ్మ కొన్ని రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం అందజేసిమీకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, నాగేల్లి అరుణ్ కుమార్, ఉప్పుల రాంబాబు, కొండ రాజు, మాచర్ల అనిల్, వీరబోయిన గంగరాజు, బొంకూరి సుదర్శన్, బొంకూరి రమేష్, లింగమల్లు, ఎండి.అబ్దుల్, కొండా పరశురాం, ఎస్కే.హస్సేన్, బొంకూరి నాగయ్య, ఉప్పుల శ్రీనివాస్, ఎస్కే.కరీం, మరికంటి అశోక్, సందు వంశీ, కొండగడుపుల నవీన్, బొంకూరి రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త

:మండల వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఏ డి ఈ మచ్చేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ఈ గ్రీవెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధిక బిల్లులు, విద్యుత్ అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యలు ఈ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రీవెన్స్ లో వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కారానికి ఉద్దేశించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ప్రజా సంక్షేమమె ధ్యేయంగా సిపిఐ పోరాటాలు



నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ ధ్యేయంగా సిపిఐ పోరాటాలు చేపడుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడులు అన్నారు, ఆదివారం నేరడుచర్లలో100 వార్షికోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నేరేడుచర్లకు సిపిఐ జాత రానున్నదని సిపిఐ పార్టీ 100వ వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ వ్యాపితంగా జరుగుతున్న ప్రచార జాత సూర్యాపేట జిల్లాలో తొలుత నేరేడుచర్లలో ప్రారంభమవుతుందని వెల్లడించారు దేశంలో 100 సంవత్సరాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని, 1925 డిసెంబర్ 26న మొట్టమొదటి కమ్యూనిస్టు సెల్ భారతదేశంలో ఏర్పడిందని ఆనాటి నుంచి నేటి వరకు అన్ని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మిక కర్షక మహిళ విద్యార్థి యువజన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య నిలబడి ప్రజల కొరకు పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని మహోన్నత పోరాట చరిత్ర సిపిఐ సొంతం అని సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అనితెలిపారు, అధిక్నార ఉన్నా లేకపోయినా అధికారంలో భాగస్వామ్యం ఉన్నా లేకపోయినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిపిఐ ముందుకు కొనసాగుతుందని కొన్ని పార్టీలు అధికారం కోల్పోగానే కనుమరుగైపోతున్నాయని మరికొందరు అధికారం పోగానే పార్టీలు మారుస్తున్నారని కానీ నిబద్ధతగల సిపిఐ కార్యకర్త ఆజన్మాంతం ఎర్రజెండ భుజాన వేసుకుని ఆ పార్టీ సిద్ధాంతాల కోసమే పనిచేస్తుందన్నారుఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల లోని132/33 కె.వి సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణముగా ఈనెల 3 న సోమవారం ఉదయం 8.30 గంటలనుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్ కో రవి వర్మ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు

## ఘనంగా ఆకాశ దీపోత్సవములు



మేళ్ళచెర్వు నవంబర్ 02 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ దుర్గాదేవి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవిసమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఆకాశ దీపోత్సవములు అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలోకార్యనిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ కె రెసిడెన్సి వన మహోత్సవం

నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కే రెసిడెన్సి కుటుంబ సభ్యులు మండలంలోని మూసీ నది తీరాన ఉన్న సోమప్ప సోమేశ్వరాలయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, మొదట ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు, అనంతరం ఆటపాటలతో ఆనందోత్సాహాల నడుమ పిల్ల పెద్ద అందరూ కలిసి ఉత్సాహభరితంగా సాయంత్రం వరకు వన మహోత్సవ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె రెసిడెన్సి పాలక మండలి అధ్యక్షులు భువనగిరి అంజయ్య ,



మాజీ సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, అరి బండి కిరణ్, సుంకరక్రాంతి కుమార్, రావులపల్లి రోశయ్య, రాసంశెట్టి రాంబాబు, కందిబండ హరిబాబు, రామకృష్ణ, రవి, వెంకట సూరి, నరేందర్, ప్రదీప్తి, సులోచన, కుమారి, మధు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక,సైన్యం వ్యతిరేక వాక్యలకు నిరసనగా ఆదివారం సాయంత్రం నేరేడుచర్ల లో ప్రధాన కూడలి వద్ద బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు, ఈ రాస్తారోకోలో భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి , పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరీనాయక్, ఉరిమల్ల రామ్మూర్తి, తాళ్ల నరేందర్ రెడ్డి, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం శావయ్య,మెట్టు మధు, వెన్నం సురేష్, బుస్స విమల, అంబటి నాగేశ్వరరావు , నారద మోహన్ రెడ్డి పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

గరిడేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై చేసిన అనుచిత వ్యా ఖ్యలకు నిరసనగా గరిడే పల్లిలో ఆదివారం మం డల బిజెపి ఆధ్వ ర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తి, సత్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడుతున్న బిజెపి పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ పేరుతో అనవసరమైన, అబద్ధపు ఆరోపణలు చేయటం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డికి సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు సోమయ్య, జనగల శ్రీనివాస్, నర్సింగ్ అంజయ్య, ం మేకపోతుల ప్రసాద్, కాంపాటి రాజు, నాయకులు నర్సింగ్ నాగ సైదులు, వాళ్ల నరేష్, బొమ్మ బాలకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గరిడేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :

40 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో తోటి స్నేహితులతో కలిసిన క్షణాలు మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి అనడంలో సందేహం లేదు... అలాంటి మధుర క్షణాలను జ్ఞాపకాలుగా ఉంచుకునేందుకు గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలోని 1984 85 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అద్యంతం ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన 60 మంది విద్యార్థులందరూ పాల్గొని ఈ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను, మధురమైన స్మృతులను పూర్వ విద్యార్థులందరూ పంచుకున్నారు. ఒకరికి ఒకరు మనసు విప్పి మాట్లాడుకున్నారు. వారి కుటుంబాల వివరాలను తెలుసుకొని ఆనందంగా గడిపారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఆ వేదిక పైనుంచి పూర్వ విద్యార్థులందరూ తమ పరిచయాన్ని, ప్రస్తుతం చేస్తున్న పనిని, వారి కుటుంబ నేపథ్యాన్ని వివరించారు. అనంతరం ఆటపాటలతో అందరూ అలరించారు. పాఠశాల ఆవరణ అంతా తిరుగుతూ తాము చిన్నప్పుడు ఆడుకున్న స్థలాలను ఆటలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పాఠశాలల్లోని తరగతి గదులను చూసుకుంటూ తాము చేసిన అల్లరి పనులను, చిలిపి చేష్టలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, వీరబాబు, విజయకుమారితోపాటు పూర్వ విద్యార్థులు ఎడవెల్లి వెంకటరెడ్డి, కంబాలపల్లి వెంకటనారాయణ, కడియం వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్ తో పాటు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 7 వరకుఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లకు గడువు



నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ కోర్సుల్లో చేరుటకు ఈనెల ఏడు వరకుచివరి అవకాశమని నేరేడుచర్ల పి ఎం శ్రీ జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలకేంద్రంకోఆర్డినేటర్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తెలిపారు, ఆయన ఆదివారం స్థానికపిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల టాస్ కేంద్రం లో ఇప్పటివరకు టెన్త్, ఇంటర్ కోర్సులందు చేరిన విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తూ, ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూవివిధ కారణాలవల్ల చదువు మధ్యలో ఆపిన విద్యార్థులకు, వయోజనులకు ఈ ఓపెన్ విధానం ద్వారా టెన్త్, ఇంటర్ పూర్తి చేసి తదనంతరం కూడా చదువులు కొనసాగించి ఉద్యోగ అవకాశాలకై పోటీ పరీక్షల్లో సత్తా చాటవచ్చని , ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు అర్హత గల చదువులు పూర్తి చేసి పదోన్నతులు పొందవచ్చని ఈ సదవకాశాలను వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ కట్ట వెంకటేశ్వరరావు కురివెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామశాఖ అధ్యక్షులుగా సైదాపురం సురేష్.



..ఆలేరు, నవంబర్ 2,ప్రభాతవార్త

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సైదాపురం సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక గ్రామశాఖ సమావేశంలో మాజీ అధ్యక్షుడు బుగ్గ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిగిరి సారయ్య, ఉపాధ్యక్షులుగా కారె రమేష్, బోడ అశోక్, ప్రధాన కార్యదర్శిగా వట్టెపు శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ. పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలసి కృషి చేస్తాను. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వంలో ఆలేరు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. . ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, ఉపసర్పంచ్ సైదాపురం శాంతమ్మ, గడ్డమీది నరేష్, మండల నాయకులు బుగ్గ నవీన్, సీత సత్యనారాయణ, బోడ నరేష్, సిరిగిరి స్వామి, బోడ శ్రీకాంత్, సూదగని నవీన్, బుగ్గ ప్రవీణ్, సైదాపురం ప్రశాంత్, బోడ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం వెంటనే అందజేయాలి



మోటకొండూర్, నవంబర్ 02, ప్రభాత వార్త:

మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించాలని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ



పిలుపుమేరకు మండల అధ్యక్షులు య్నెల్లల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తేర్యాల, వివిధ గ్రామాలలో తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను, ఐకెపి సెంటర్లను, పి ఎ సి ఎస్ సెంటర్లను జగన్మోహన్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంతా తుఫాన్ వల్ల చేతికివచ్చిన పంటలు నేల పాలు కావడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. రైతుల కష్టాలను గాలికి వదిలేసారని రైతుల కోసమే మా ప్రభుత్వం ఉందని ప్రగల్బాలు పలికినటువంటి కాంగ్రెస్ పార్టీ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఇప్పటివరకు వారిని గుర్తించి పంట నష్టపరిహారం చెల్లించకపోగా కోసిన ధాన్యం కల్లాలలో తడిసి ముద్ద అవుతున్న కాంట పెట్టే పరిస్థితిలో లేదు తక్షణమే రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున చెల్లించాలి. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టినటువంటి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణ రాష్ట్రం లో తక్షణమే అమలు చేయాలని. రైతు లకు రెండు లక్షలరూపాయలు రుణమా ఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జోరుక ఎల్లేష్, గాజుల బాలరా జ్ ,బాలగోని ముత్యాలు, చిన్నం రమేష్, బొంగు భాస్కర్ శ్రీరాముల శ్రీను, బొంగు వెంకటేష్, నరసింహ, అంజయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఆలేరు, నవంబర్ 2 !! ప్రభాతవా

ఆలేరు పట్టణంలో జరగనున్న విద్యుత్ వినియోగదారుల సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ వెంకటేష్ తెలిపారు. ఆలేరు సబ్‌స్టేషన్‌లో నిర్వహించే ఈ సదస్సులో ఆలేరు, యాదగిరిగుట్ట, మోటకొం డూర్, రాజాపేట మండలాలకు చెందిన విద్యుత్ వినియో గదారులు తమ సమస్యలను వివరించి పరిష్కరించుకోవచ్చునన్నారు.

## శశికుమార్ ఉద్యోగ విరమణ....



రాజాపేట, నవంబరు 2, ప్రభాతవార్త :

రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు మారోజు శశి కుమార్ ఉద్యోగ విరమణ, అభినందన సత్కార సమావేశం జరిగింది. బొందుగుల పరిధిలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. అమరేందర్ రెడ్డి, గడసంతుల మధుసూదన్, రాజపేట ఎంఈఓ చందా రమేష్, మాజీ ఎంఈఓ లు బల్ల దామోదర్ వంచ ఉపేందర్ రెడ్డి, బూర్గు మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు, రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు, అన్ని పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఇతర నాయకులు పాల్గొని మాట్లాడారు. శశి కుమార్ సేవలను కొనియాడుతూ శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. విద్యార్థులు, బంధువులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బుస్సా రమేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక పారాయణం.



రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :

జై శ్రీమన్నారాయణ భక్తబృందం చే సామూహిక పారాయణ కార్యక్రమాన్ని శనివారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం, హరే రామ హరే కృష్ణ ఏకనామ జపం చేసారు. ఈ పారాయణం లో రాపాక భాగ్యలక్ష్మి ్మ,బిర్రు భాగ్య లక్ష్మి ్మ , పుష్ప, చామకూర అరుణ, అనిత, ఉప్పల స్వప్న, సభ్యులు పాల్గొన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :

రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన రైతు నీల



నరసింహులుకు సంబంధించిన పాడి ఆవు ఆదివారం విద్యుత్తు షాక్ కు గురై మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఈ సంఘటన జరగగా సుమారు లక్ష రూపాయల విలువైన ఆవు చనిపోయిందని గ్రామస్తులు చెప్పారు. పాడి ఆవు పైనే జీవనాధారం కొనసాగిస్తున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.




## ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవా

వ్తికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పేద్దేములు మండలం కందనెల్లి గ్రామం లో బాధిత కుటుంబమైన సత్తప్ప ,మల్లమ్మల 50 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్య , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పరామర్శించారు. ఈ ఘటన జరగటం బాధాకరమని, స్థానిక కలెక్టర్ కు ఫోన్ చేసి కుటుంబానికి సహాయం అందేటట్లు చూడాలని, బీర్ల ఫౌండేషన్ సహకారంతో 10వేల రూపాయల ఆర్థిక సహాయం బీర్ల అయిలయ్య అందజేశారు.

## హైదరాబాద్ నిరసన ర్యాలీలో మహేష్



రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :

హైదరాబాదులో జరిగిన నిరసన ర్యాలీలో ఎం ఈ ఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజ మహేష్ మాదిగ పాల్గొన్నారు. సిజెఐ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ, న్యాయవ్యవస్థ మీద దాడిగా పరిగణిస్తూ రాజ్యాంగ వ్యవస్థను బలహీనం చేయడం కోసం, జరిగిన దాడి అని, ఇది పూర్తిగా రాజ్యాంగంపై జరిగిన దాడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి సురేష్ మాదిగ, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

రాజాపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :



ం ా జ ే ఎ ట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరీ చేయాలని టీచర్స్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డికి రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ వినతిపత్రం అందజేశారు. రాజాపేట లో ఎమ్మెల్సీ పింగళి రెడ్డిని కలిసిన టిఆర్ఎస్ పార్టీ బృందం వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించినట్లు సట్టు తిరుమలేష్ తెలిపారు. జిల్లా మారుమూల మండలం రాజాపేట లో అధిక సంఖ్యల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని అవసరాలకై నిధులు ఇవ్వాలని కోరినట్లు తిరుమలేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు వానరాసి రాజు, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ తదితరులున్నారు.

# కామ్రేడ్ నల్ల నర్సింహారెడ్డి జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

తిరుమలగిరి నవంబర్ 2 ప్రభాతవార్త

ఈనెల 5న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ మల్లు నర్సింలు 32వ వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు నేత అన్నారు ఆదివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్ల నరసింహులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సిపిఐ పార్టీ నాయకుడిగా ప్రజల విముక్తి కోసం ప్రాణాలు విడిచి ఉద్యమించిన యోధుడు అని ఆయన అన్నారు తెలంగాణ విముక్తి పోరులో పలుమార్లు పోలీసులకు పట్టుబడిన వెన్ను చూపని ధీరుడు అని ఆయన చెప్పారు న్యాయస్థానంలో మూడుసార్లు ఉరిశిక్ష విధించిన భయపడకుండా తన వాదనను అత్యంత చాకచక్యంగా ధైర్యంగా వినిపించి న్యాయస్థానాల చేతనే తెలంగాణ టైగర్ జనగామ సింహం పిలిపించుకొనబడిన వీరుడు అని ఆయన చెప్పారు నరరూప రాక్షసుడు విసునూరు దేశ్ముఖ్ రేపాక రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ దొరసాని కబంధ హస్తాల నుండి జనగామ దేవరుప్పుల ప్రాంత ప్రజలకు



విముక్తి కోసం సర్వం ధారపోసిన త్యాగశీలి మల్లు నరసింహులు అని ఆయన చెప్పారు అలాంటి మహనీయుని వర్ధంతి వేడుకలను ఈ ప్రాంతంలో మనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అలాంటి మహనీయుని వర్ధంతి సభను ఈ ప్రాంతం నుండి వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు చేను శ్రీనివాస్ తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య బీసీ సంఘం రాష్ట్ర సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్ బీసీ సంఘం జిల్లా నాయకులు ఆవుల వెంకటేశం యాదవ్ రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చింతకింది మురళి గిలకత్తుల రాము గౌడు జై చందర్ కందుకూరి ప్రవీణ్ మెతుకు నరసింహ బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ,ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ చలో హైదరాబాద్

తిరుమలగిరి నవంబర్ 2 ప్రభాతవార్త



హిందూ ముస్లింల ఐక్యతను ఆకాంక్షి స్తూ చలో హైదరాబాద్ 8, 9 తేదీల్లో ఎల్బీనగర్ లో జరిగే జైహో జాతీయ జీవి సమ్మేళనానికి తరలిరావాలని ప్రజలకు జైభారత్ పిలుపు ఇచ్చారు హిందూ ముస్లిం ఐక్యతను కాంక్షి స్తూ హైదరాబాదులోని ఎల్బీనగర్లో జరిగే జైహో మూడవ జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని పిలుపునిస్తూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఖదిజ్ఞాసి శ్రీను నాయక్ , జైహో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర నాయకులు, బైరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 8 తేదీన జరిగే హిందూ ముస్లిం సమైక్యత ప్రదర్శన, 8,9 జరిగే జైహో జాతీయ సమ్మేళనం కరపత్రాలు తిరుమలగిరి క్రాస్ రోడ్ వద్ద కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మతోన్మాదం విలయతాండవం చేస్తుందని, అన్ని రకాల మతోన్మాదాలను తుదముట్టిస్తూ హిందూ, ముస్లిం ఐక్యతను సాధించడమే లక్ష్యంగా ఈ జాతీయ సమ్మేళనం జరుగుతుందని అన్నారు. గాంధీ, గఫార్ ఖాన్ లు చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్టు వేదాంతమేధస్సు ఇస్లాం శరీరంతో కూడిన మహోజ్వల భారతదేశాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి గుండు వెంకన్న జహంగీర్, శేఖర్ రెడ్డి, కొత్తగట్టు యాదగిరి, దానయ్య, శ్యామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పులవేనారెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త:

వినియోగదారులకు ఆన్లైన్ సర్వీస్ మెరుగైన సేవలు అందించి ప్రజల నుండి ఆదరాభిమానాలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఆదివారం సూర్యాపేట మొబైల్స్ !! ఆన్ లైన్ సర్వీసెస్ షాపును నిర్వాహకులు సందనబోయిన మధు కృష్ణ అబ్దుల్ రియాజ్ తో కలిసి షాప్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నుండి ఆధార అభిమానాలను చేరువ అయ్యేవిధంగా అన్ని రకాల మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ మరియు ఆన్లైన్ సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో



ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, నాయకులు వెలుగు వెంకన్న,ఆకుల లవకుశ, ఆయుబ్ ఖాన్, కోల నిరంజన్ వీర్ల వాసు, యాట వెంకన్న, బైరు వెంకన్న, కోల లక్ష్మణ్, కొండ శ్రీను, పందిరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ

సూర్యాపేట టౌన్, నవంబర్ 02, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్,మీలా వాసుదేవ్ సౌజన్యంతో పట్టణానికి సమీపంలోని గాంధీ నగర్ లో గల దివంగత నేత మీలా సత్యనారాయణ తోటలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, సంఘ నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజనం చేశారు.అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు.సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన కార్యక్రమాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వన సమారాధనతో మన సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కలగడంతో పాటు బంధం, స్నేహం బలపడతాయని అన్నారు.వన సమారాధన కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వారందరిని అభినందించారు. ఈ వేడుకలలో వందలాదిమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.చిన్నారులకు,పెద్దలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, తోట శ్యాంప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యక్రమ ఆర్గనైజర్లు కలకోట లక్ష్మయ్య,పబ్బతి వేణుమాధవ్, కక్కిరేణి చంద్రశేఖర్ ఈగ దయాకర్,వల్లా లక్ష్మయ్య,శ్రీరంగం రాము, దేవరశెట్టి సత్యనారాయణ,గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య , పోలా రాధాకృష్ణ, బెలిదే శ్రీనివాస్ ,మిట్టపల్లి రమేష్,మంచాల శ్రీనివాస్,మనసాని నాగేశ్వర రావు,నూక రవి శంకర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి రామయ్య,చింత వెంకన్న ,గుడుగుంట్ల విద్యాసాగర్ ,బ్రాహ్మణ పల్లి బ్రహ్మయ్య,బ్రహ్మదేవర సరస్వతి,మీలా విజయ,మీలా వీరమని,మిట్టపల్లి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిధి

తిరుమలగిరి నవంబర్ 2 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన దాసగాని సత్తయ్య గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60,000/ రూపాయల చెక్కుని తాటిపాముల గ్రామానికి చెందిన కోలా రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నేతృత్వంలో ఏ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటూ ప్రతి పేదవానికి సేవ చేయడమే ధ్యేయంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో తిరుమలగిరి మండల నాయకులు



. తిరుమలగిరి నవంబర్ 2 ప్రభాతవార్త

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం ఆదివారం నాడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రాజ్ నగర్ బూత్ నెంబర్ 358 లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన తిరుమలగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ,దుప్పెల్లి అబ్బాస్ పత్తేపురం సుధాకర్ గుగులోత్ భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల యూత్ ఉపాధ్యక్షులు బొంద్ల వంశీ, వెల్పుల రమేష్, చంటి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మండల టీఎస్ యుటిఎఫ్ కమిటీ

జాజిరెడ్డిగూడెం నవంబర్ 2 (ప్రభాత వార్త)

టీఎస్ యుటిఎఫ్ జాజిరెడ్డిగూడెం నూతన మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బి. బాలు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో విద్యా అభివృద్ధి కోసం తీసుకునే విధానపరమైన నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు అందిస్తామని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కోటమర్తి వీరయ్య తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎంఇవో బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగంటి వెంకన్న, ఉపాధ్యక్షులు కాకి సీనయ్య, కార్యదర్శులు నోముల వెంకటేశ్వర్లు, సి. హెచ్. వెంకటేశ్వర్లు, జటంగి నాగయ్య, ఆడిట్ కన్వీనర్ ఆర్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాలు అద్భుతం

.ఎంపీ డాక్టర్ కడియం

.హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాత వార్త.



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల కులదైవమైన పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణం, వారు నిర్వహించుకునే బ్రహ్మోత్సవాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య అన్నారు.మండల కేంద్రంలో ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం పాల్గొన్న కావ్య ముదిరాజ్ కులస్తుల ఐక్యతను, వారి భక్తి భావాలను చూసి ఎంతో సంబరపడ్డారు. హసన్ పర్తి ముదిరాజ్ స్త్రీ లతోపాటు డివిజన్లోని అన్ని కులాల స్త్రీలు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం చూస్తే ఒకరి కులదేవతను అన్ని కులాల ప్రజలు ఆదరించడం గొప్ప ఐక్యతను చాటుతుందని పేర్కొన్నారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను నెలకొల్పి మానవత్వాన్ని చాటుకుంటుందని ఆమె గుర్తు చేశారు. ఆలయం ఎంతో అందంగా నిర్మించడంతోపాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు పెద్దమ్మ నరసింహా రాములు మాట్లాడుతూదేవాలయాలు హిందువులకు శాంతి , విశ్వాసానికి చిహ్నం కార్తిక మాసంలో జరిగే అత్యంత పవిత్ర గల ఉత్సవాలుగా ప్రజలు భావిస్తారని, గత 5 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా ముదిరాజ్ సంఘం కులదైవమైన పెద్దమ్మ తల్లికి కళ్యాణం జరిపించి బోనాలతో ఊరేగించి కులదైవంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో. ఆరోగ్యాలతో ఉండాలని . ఈ దేవాలయాలము పూజలు, నైవేద్యాలు సమర్పించడానికి వచ్చే ప్రజలకు సందర్శకులకు నిత్య తెరిచి ఉంటాయని వారు తెలిపారు. ఎంపీ కడియం కావ్య ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ కులస్తుల కోరికని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుజన్ను రవీందర్. పుల్ల రవీందర్. ఎల్ఐసీ వెంకటేశ్వర్లు. వీసం సురేందర్ రెడ్డి, వేల్పుల సంపత్ యాదవ్. గొర్రె కిరణ్ కుమార్. బిగుళ్ల సురేష్. పల్లెపు అనుష, వేల్పుల సాంబయ్య వల్లాల గంగాధర్, గరిగె రాజు. ఆకుతోట రాజేందర్. సతీష్, ముదిరాజ్ కు

## విహారయాత్రకు వరంగల్ 2 డిపో నుండి స్పెషల్ బస్సు

వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్

నవంబర్ 2, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్



:తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశాల ప్రకారం విహార యాత్ర ప్రయాణికుల కోసం వరంగల్ 2 డిపో నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజ్ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా ది. 09. 11. 2025 ఆదివారం రామప్ప, మల్లూరు, బోగత జలపాతం, మేడారం తదితర ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ బస్సు ద్వారా హన్మకొండ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు హనుమకొండ చేరుకుంటుందని డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్కరికి సందర్శనకు 600 రూపాయలు, అలాగే హాఫ్ టికెట్ 400 రూపాయలుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. యాత్రకు వెళ్ళే ప్రయాణికులు తమ తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఒకరోజు ఆనందంగా గడపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీటు రిజర్వేషన్ కొరకు 9959226048, 98668 32734 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవలసిందిగా వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండలో తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను పంపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100 కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహా నీటిలో చిక్కుకుపోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్.డి.ఆర్.ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే, అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు.హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని రకాల సహాయక చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల ను మోసం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి,ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

బిక్షటమండ శ్రీకాంత్ శీనీ, హనుమకొండ జిల్లా కార్యదర్శి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ లు అన్నారు. ఆదివారం రోజున హనుమకొండ నగరంలోని జులైవాడలో ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ బిక్షటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయి, అభిషేక్, అనుపు కుమార్, పవన్ కుమార్, సూరజ్ రాహుల్, రణదీప్, అరుణ్, కుమార్ శేఖర్ పాల్గొన్నారు.




## తాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి

ఇల్లందు అర్బన్, నవంబర్ 2, ప్రభాత వార్త : సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గంలో భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని రాజీవ్ నగర్ ఏరియాలో గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రచారాన్ని విస్తృతం చేసి, విరాళాల సేకర కార్యక్రమాన్ని ప్రారంభించారు . సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.

## ఎర్రగట్టుగుట్ట పద్మశాలి సంఘం కమిటీ ఎన్నిక

హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట ప్రాంత పద్మశాలి కులస్తులు ఎర్రగట్టు గుట్ట ఆవరణంలో ఆదివారం సమావేశం ఏర్పరచుకొని పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు విడపు ప్రతాప్ తెలిపాడు. అధ్యక్షుడిగా మాటేటి రవీందర్, కార్యదర్శి పాశికంటి నరేందర్, కోశాధికారి కనుకుంట్ల సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపాడు. కమిటీ డైరెక్టర్స్ గా మేకం రంజిత్ కుమార్, ఇప్పకాయల మనోహర్, కడారి రమేష్, దాసరి శ్రీనివాస్, మోతే కృష్ణమూర్తి లను కమిటీ సభ్యులుగా నియమించినట్లు ప్రతాప్ తెలిపాడు . ఈ సందర్భంగా నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపినారు.

## గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి.అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షి ంచారు.

## పద్మావతి కాలనీలో వ్యక్తుల హల్ చల్ భయభ్రాంతులకు గురైన కాలనీవాసులు

హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ పద్మావతి కాలనీ లో శనివారం అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు మద్యం సేవించి ఓ వ్యక్తి ఇంటి పైకి వెళ్లి హల్ చల్ చేసినట్లు సోషల్ మీడియాలో వీడియోలు సంచరిస్తున్నాయి. ఓ వ్యక్తిని టార్గెట్ చేసి నంది శ్రీనివాస్, మూలా దేవేందర్ గౌడ్ లతోపాటు మరికొంతమంది వ్యక్తులు నానా బూతులు తిడుతూ ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేసినట్లు వారు తెలిపారు. భయానికి గురైన కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అక్కడ ఉన్న నంది శ్రీనివాస్, దేవేందర్ లను అక్కడ నుంచి పంపించారు. ఇలా అర్ధరాత్రి కాలనీలో భయాన్ని కలిగిస్తున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# కేసముద్రం లో పలు రైళ్ళ హాల్టింగ్ కోసం ఎంపి వద్దిరాజు రవిచంద్రకు వినతి

కేసముద్రం 2 నవంబర్ ప్రభాతవార్త.

కేసముద్రం లో పలు రైళ్ళ హాల్టింగ్ కోసం ఎంపీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. కేసముద్రం చుట్టుపక్కల గ్రామీణ మరియు సెమీఅర్బన్ ప్రాంతాలకు కీలకమైన వ్యాపార మరియు రవాణా కేంద్రంగా పనిచేస్తున్న కేసముద్రం రైల్వే స్టేషన్ లో తిరుపతిసికింద్రాబాద్ పద్మావతి ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12763) సాయినగర్ షిర్డీవిశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17206/17205) షిర్డీ సాయి నగర్‌కాకినాడ పోర్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17208/17207) నరసాపూర్‌నాగర్‌సోల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12787/12788) సికింద్రాబాద్‌గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12705/12706) సికింద్రాబాద్‌మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12745/12746) పలు రైళ్ల హాల్టింగ్ కోసం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలసి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భముగా



ఎంపి (రాజ్యసభ సభ్యుడు) వద్దిరాజు రవిచంద్ర సానుకూలంగా స్పందించి వెంటనే కేంద్ర రైల్వే మంత్రి మరియు అధికారులతో ఫోన్లో విషయాన్ని వారి దృష్టికి తీసుక వెళ్లారు. రైల్వే అధికారులతో చర్చించి కేసముద్రం రైల్వే స్టేషన్ లో గతంలో హాల్టింగ్ ఉన్నవి మరియు కొత్తవి పలు సూపర్ ఫాస్టు మరియుహామీ ఇవ్వడం జరిగిందని చందా గోపి తెలిపారు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని చందా గోపి తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్వామి ఏకాంతం శ్రీనివాస్ రాము సుభాష్ లక్ష్మీ నారాయణ అమరేందర్ తదితరులు ఉన్నారు

# ఘనంగా సమాధుల పండుగ

ఇల్లందు అర్బన్, నవంబర్ 2, ప్రభాత వార్త :ఈ లోకం విడిచి పరలోకానికి వెళ్లిన తమ కుటుంబ సభ్యులు, బంధువులను సమాధుల పండుగ రోజున కీర్తించటం క్రైస్తవుల ఆనవాయితీ. పిల్ల పాపలతో కలిసి సమాధులను అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేయటం ప్రత్యేకత. ఆదివారం సాయంత్రం పట్టణంలోని బందెల మల్లయ్య కుంట ప్రాంతంలో గల సమాధుల వద్ద సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు సమాధులను విద్యుత్ దీపాలు కొవ్వొత్తులతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి



కొత్తగూడ నవంబర్ 02 ప్రభాతవార్త :

వెలుబెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోలారం మాజీ సర్పంచ్ వజ్జ పాపయ్య సతీమణి అనారోగ్యంతో మరణించగా, కిష్టాపురం గ్రామంలోని బుర్కా ప్రశాంత్ కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన ములుగు నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మనబోయిన వేణు యాదవ్, భూపతి తిరుపతి, బానోతు వీరన్న , వాసం వెంకన్న , మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, పుల్సం నారాయణ, బానోతు కిషన్ నాయక్, అజ్మీరా రమేష్, క్యెలపల్లి దేవేందర్ రావు, వాసం రాములు, బానోతు పరమేష్, చింత అనిల్ , కుంసోత్ వెంకట్, అజ్మీరా రవి, రాజన్న ననుబోతుల లింగన్న బోలా రమేష్ ఉల్లింగుల బాలకోమూరు కొనుకటి ప్రశాంత్ కొమరం సిద్దు బుర్కా శివాజీ యట్టి శ్రీను బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకునే బాధ్యత మంత్రి సీతక్కకు లేదా

కొత్తగూడ నవంబర్ 03 ప్రభాత వార్త

: ముంథా తుఫాన్ వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని వ్యాఖ్యానించారు. అకాల వర్షాల వల్ల కొత్తగూడ గంగారం మండలాల్లో 200 ఎకరాల పంట నష్టం జరిగిందని, నష్టం జరిగిన కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచన వేసి రైతులను ఆదుకోవాలని ఆమె తెలిపారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ.50 వేలు ఖర్చు అవుతుందని, అందుకే రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మనబోయిన వేణు యాదవ్, బానోతు నెహ్రూ, భూపతి తిరుపతి, బానోతు వీరన్న, వాసం వెంకన్న, మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, పుల్సం నారాయణ, బానోతు కిషన్ నాయక్, అజ్మీరా రమేష్, తక్కెల పల్లి దేవేందర్ రావు, వాసం రాములు, బానోతు పరమేష్, చింత అనిల్, కుంసోత్ వెంకట, అజ్మీరా రవి, ననుబోతుల లింగన్న, బోలా రమేష్, ఉల్లింగుల బాలకోమూరు, కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు, బుర్కా శివాజీ ,యట్టి శ్రీను, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే పత్తి విక్రయించండి

గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త



పత్తి రైతులు తమ పత్తి ఉత్పత్తులను సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎల్ల నరేష్‌రెడ్డి కోరారు. గూడూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్తి రైతులు నెక్కొండ వ్యవసాయమార్కెట్ వారి ఆధ్వర్యంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తరలించి విక్రయించాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని బట్టి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు. తేమశాతం 8 నుండి 12 వరకు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లాలన్నారు. పత్తి 8 శాతం తేమ ఉంటే రూ.8110, 9 శాతం ఉంటే రూ.8028, 10 శాతం ఉంటే రూ.7947, 11 శాతం ఉంటే రూ.7866, 12 శాతం ఉంటే రూ.7785 మద్దతు ధర లభిస్తుందన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండలానికి చెందిన మార్కెట్ డైరెక్టర్లు సమ్మెట శ్రీనివాస్, కందిక సుమలత పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కార్తికమాసోత్సవ వేడుకలు

గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త



గూడూరులోని సనాతన శివాలయంలో పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు ప్రతి నిత్యం కొనసాగుతున్నాయి. గత నెల 22 నుండి కార్తీకమాసం ప్రారంభం కాగా హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసం ఆసాంతం స్థానిక శివాలయంలో , లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నిత్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీకమాస ఆరంభానికి సూచకంగా అదేరోజు శివాలయంలోని ధ్వజస్తంభంపై ఆకాశదీప ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రతి రోజు సాయంత్రం ఆకాశదీపాన్ని ప్రత్యేక పూజల మధ్య భక్తులు ఆవిష్కరిస్తున్నారు. ప్రతిరోజు వేకువజామునే శివాలయానికి వెళుతున్న భక్తులు శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం పంచనాద హారతి సమర్పిస్తున్నారు. కాగా ఈనెల 5న కార్తీకపౌర్ణమి వేడుకలను శివాలయంలో ఘనంగా నిర్వహించే దిశగా ఆలయ కమిటి సమాయత్తమవుతున్నది.

# వరికి మచ్చ తెగులు

గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త

అధిక వర్షాల కారణంగా వరిలో గింజ మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున్న దాని నివారణకు ప్రోపికొనజోల్, స్ట్రెరోమేసిఫిన్‌లను కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఇది సంభవించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా వరిలో కంకినల్లి కూడా ఆశించే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దీని నివారణకు స్ట్రెరోమేసిఫిన్‌ను నిటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

# అయ్యప్ప సేవా సమితి చేయూత

కొత్తగూడ నవంబర్ 2 ప్రభాత వార్త :



మండలంలోని కిస్టాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన తోటి అయ్యప్పస్వామి బుర్క ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సహాయం అందించి తమ సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం గోవర్ధన్ గురుస్వామి, అయ్యప్ప స్వాముల ఆలోచనల మేరకు ప్రశాంత్ కుటుంబానికి వారి ఇంటికి అవసరమైన గోడలను నిర్మించేందుకు తోడుగా అయ్యప్ప సేవ సమితి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు వాసం వీరస్వామి, యాదగిరి కిరణ్ కుమార్, అజ్మీరా రాజన్న, వట్టం సుదర్శన్, వేయికండ్ల జితేందర్, మల్లెల వీరస్వామి,వాసం సురేష్, గుగులోత్ వీరన్న, డాక్టర్ కృష్ణ, వాసం వెంకన్న, బానోత్ నరేష్, అజ్మీరా రమేష్ నాయక్, తో పాటు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మన రోడ్డును మనమే బాగు చేసుకుందాం.

... కేసముద్రం నవంబర్ 2 ప్రభాతవార్త.




....అర్పణపల్లి గ్రామ యువకుని చొరవతో రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు మొరంతో పూడ్చివేత...... అర్పణ పల్లి గ్రామములో వట్టి వాగు మొన్న కురిసిన తుఫాను తో భారీ వర్షాలు కురవగా వట్టి వాగు ప్రవాహం ప్రమాద స్థాయి కంటే మించి ప్రవహించడంతో ప్రధాన రహదారి వరద ఉధృతికి వట్టి వాగు సమీపంలో ప్రధాన రహదారి పై భారీ కుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ప్రదేశంలో అర్పణపల్లి గ్రామానికి చెందిన యువకుడు, జర్నలిస్ట్ గంధం భరత్ చొరవ తీసుకుని ఒక టిప్పర్ తో మొరం తెప్పించి డోజర్ మరియు రోడ్ రోలర్ సహాయంతో రోడ్డు చదును చేయించి వాహనదారులకు కేసముద్రం వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను మొరంతో రోడ్డును బాగు చేయించిన గంధం భరత్ ను అర్పణపల్లి గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# రోడ్డు కు ఇరువైపులా మొక్కల తొలగింపు

గంగారం నవంబర్ 2,ప్రభాతవార్త.

మండలంలో కోమట్లగూడెం నుండీ జంగలపల్లి గ్రామం వరకు రహదారికి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులకు,నీ నున్న,ను అంటూ గంగారం మాజీ జడ్పిటిసి ఈసం రామ సురేష్ తన స్వంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి,వాహనదారుల ప్రమాదాల నుండి రక్షి ంచారు దీనితో వాహనాదారులు ఆమె సేవను గుర్తించి,మండల ప్రజలు అభినందించారు,



## రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున గీత కార్మికులు తరలి రావాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా 28వ తేదీన జరిగే భారీ ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ కు రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆహ్వాన సంఘం సమావేశం ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్గ్రేషియా లాంటి హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లు గీత వృత్తి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జావ్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా ,తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం




ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇందుకు తగిన ప్రణాళిక రూపొందించడం కోసం 3 రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోలిశెట్టి యాదగిరిరావు వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వీరబోయిన వెంకన్న మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్ సంఘం జిల్లా కార్యదర్శి సూర్యాపేట పట్టణ మాజీ కౌన్సిలర్ వల్లు మల్సూర్ మద్ది అంజిబాబు జిల్లా ఉపాధ్యక్షులు అబ్బ గాని భిక్షం గుణగంటి కృష్ణ ఉయ్యాల నగేష్ బత్తుల జనార్ధన్ బోడపట్ల జయమ్మ బట్టిపల్లి నాగమల్లయ్య నోముల వెంకన్న జేరిపోతుల కృష్ణ సోమగాని మల్లయ్య బెల్లంకొండ ఇస్తారు మద్దెల నరసయ్య అనంతుల చంద్రయ్య ఆకుల రమేష్ మొగుళ్ళ మహేష్ దోనేటి పిచ్చయ్య బాలగోని మురళి మండవ సైదులు కప్పల సత్యనారాయణ బొమ్మగాని మారయ్య కమ్మగాని సైదులు రాచకొండ నాగరాజు మామిడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

వైభవంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం. సత్యనారాయణ వ్రతాలు

భువనగిరి రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షి ణాయణం కార్తీకమాసం శుక్ల పక్షము శరత్ ఋతువు ద్వాదశి ఆదివారము సందర్భంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేకువ జామున సుప్రభాతసేవతో ప్రారంభమై శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనం, స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వారి సన్నిధిలోని లక్ష్మి మంటపంలో సకల పుణ్య ప్రాప్తి కొరకు,కార్తీక దామోదర హవనమును నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సకలాభీష్ట సిద్ధికొరకు శ్రీ సత్యనారాయణ వ్రతములను నిర్వహించారు. జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఆదివారం సుమారు 5 వేల మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించి నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యలకు మోక్షం

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి




యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

రెవెన్యూ శాఖ భవిష్యత్తు భూమి ఉన్నంతకాలం సజీవంగా ఉంటుందని,ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, మౌలిక సదుపాయాల కల్పనతో రెవెన్యూ డిపార్ట్మెంట్ను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉద్యోగుల జేసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి అన్నారు.యాదాద్రిలో ఆదివారం జరిగిన టీజీటీఏ (తెలంగాణ గజటెడ్ తహసీల్దార్ల అసోసియేషన్), టీజీఆర్ఎస్ఏ (తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.2026 రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతుల సంవత్సరం అవుతుందని,రాష్ట్ర రాజధానిలో రెవెన్యూ క్లబ్ నిర్మాణం ప్రారంభిస్తామ ని, ఫ్యూచర్ సిటీలో రెవెన్యూ హౌసింగ్ సొసైటీ కింద వెయ్యి ఎకరాల భూమి కొనుగోలు కార్యక్రమం జరుగుతోందని లచ్చిరెడ్డి వెల్లడించారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధనే టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.జేపీవోలు, డీటీలు,




డిప్యూటీ కలెక్టర్ల నియామకాలతో శాఖలో పనిభారం తగ్గుతుందని, క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి నిర్ణయాలతోనే మనం ముందుకు సాగాలని, బాధ్యతతో ఉద్యోగం చేస్తూనే కుటుంబానికి సమయం కేటాయించాలని లచ్చిరెడ్డి సూచించారు. 2026 జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు కూడా వెల్లడించారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గత ఏడాది టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలు, ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, రెవెన్యూ అసోసియేషన్ భవనాల నిర్మాణం కోసం భూముల గుర్తింపు, కేటాయింపు అంశాలు చర్చించారు. ప్రభుత్వ ఉద్యోగుల హౌసింగ్ పాలసీ, నగదు రహిత చికిత్స అమలు, రెవెన్యూ శాఖలో శిక్షణ కార్యక్రమాలు, తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు, వాహనాలకు నిధులు, కారుణ్య నియామకాలు వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ కో చైర్మన్ కేతావత్ రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్షుడు ఎస్.రాములు, కార్యదర్శి రమేష్ పాకా, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, కార్యదర్శి వి.భిక్షం, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణ, టీజీటీఏ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు పొదిల రవికుమార్, టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కొండం వెంకటరెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్టిస అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా సోమ నరసింహ చారి

రామన్నపేట, నవంబర్ 2 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా సోమ నరసింహ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా ఎ చెందిన కొల్లోజు సోమ నరసింహ చారి జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తినే నమ్ముకున్న కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని అలాగే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నరసింహ చారిని పలువురు అభినందించారు.

# పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 2(ప్రభాతవార్త):

కురిసిన అకాల వర్షాలకు వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బల్కే సత్తయ్య, జాల సత్యనారాయణ, రైతులకు చెందిన వరి, పత్తి పంటలు పూర్తిగా నేలకు ఒరిగిన పంటలను ఆదివారం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను కారణంగా మండలంలోని వరి పంటలకు మరియు పత్తి చేనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరి చేలు నేల మీద పడడంతో వడ్లు, పొలాల్లోనే మొలకెత్తడం జరిగిందన్నారు. ఆరుకాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, బోయ మంకులు, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

